RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెండ్డి

www.localguidenews.com

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,281 | పేజీలు -12 | గురువారం - 05 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్.. 2,721 పోస్టులతో నోటిఫికేషన్ జారీకి ఛాన్స్



డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఈ రోజు (బుధవారం) రాత్రికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసే ఛాన్స్ ఉంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2 వేల 721 పోస్టులతో రెండో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం.

అమరావతి, నవంబరు 4 : డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఈ రోజు (బుధవారం) రాత్రికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసే ఛాన్స్ ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2 వేల 721 పోస్టులతో రెండో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం. గత నెల 13వ తేదీన సార్ట్ నోటిఫికేషన్‌ను సీఎం చంద్రబాబు సర్కార్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రోజు రాత్రికి పూర్తిస్థాయి నోటిఫికేషన్ ఇచ్చేందుకు విద్యాశాఖ సిద్ధం అవుతోంది. ఇవాళ నోటిఫికేషన్‌లో దరఖాస్తుల మిగతా..2లో

మహిళా కండక్టర్ ప్రవళిక మృతి.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొన్నం



ప్రయాణికురాలితో గొడవలో గాయపడ్డ కండక్టర్ ప్రవళిక మృతి

పది రోజులుగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ

హైదరాబాద్:ప్రయాణికురాలితో జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న టీఎస్ఆర్టీసీ మణుగూరు డిపో మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పది రోజులుగా చికిత్స పొందుతున్న ఆమె, నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రవళిక మరణం తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి అన్నారు. "ప్రవళిక కోలుకుని తిరిగి వస్తుందని ఆశించాం. కానీ ఆమె మృతి చెందడం చాలా బాధాకరం. ఆమె కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ అండగా ఉంటుంది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో

పోలవరం-బనకచర్ల లింక్‌పై రేవంత్ సర్కార్ ద్వంద్వ వైఖరి



- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ఇస్తున్నారన్న కవిత
- నదీ జలాల వినియోగంపై ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని విమర్శ
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని సూచన

హైదరాబాద్: పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదీ జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని,

తెలంగాణ ప్రగతిలో యాదవుల భాగస్వామ్యం అవసరం

- యాదవులు కొరగానే తమ ప్రభుత్వం సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- ఇది యాదవులకే కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆత్మగౌరవ సమ్మేళనమని పేర్కొన్నారు.



హైదరాబాద్, నవంబరు 4 : యాదవులు కొరగానే తమ ప్రభుత్వం సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది యాదవులకే కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆత్మగౌరవ సమ్మేళనమని పేర్కొన్నారు. యాదవ సోదరులందరికీ సదర్ సమ్మేళన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో (బుధవారం) హైదరాబాద్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ఎక్కడా లోటు లేకుండా చూసే బాధ్యత తమదని మాటిచ్చారు.

భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం..

దేశంలో తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనేదే మిగతా..2లో

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం




- **తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.**
- **రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.**

హైదరాబాద్, నవంబరు 4: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మిగతా..2లో

ప్రధాని మోదీ 'దేశద్రోహి'

అని ఐదు నిమిషాల్లోనే నిరూపిస్తా

- ఏడాదిలోపే ప్రభుత్వం కూలిపోతుందని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.
- పంజాబ్ లోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం డ్రగ్స్‌ను నిర్మూలించలేదని దుయ్యబట్టారు.



ఢిల్లి: కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశద్రోహి అని, ఆయన్ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రిస్తున్నారని, తనతో చర్చకు వస్తే ఆ విషయాన్ని 5 నిమిషాల్లో నిరూపిస్తానని అన్నారు. ఈ అంశంపై చర్చకు రావాలని ప్రధానికి సవాల్ విసిరితే పార్లమెంటులో చర్చిద్దామని ఎన్డీయే నేతలు అంటున్నారని చెప్పారు. కానీ లోక్‌సభలో తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని రాహుల్ తెలిపారు. దేశంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు షా మూడు సంవత్సరాల గడువు పెట్టారని, అయితే అప్పటికి ఆయన ఆ పదవిలో ఉంటారో? లేదో? అని రాహుల్ సెటైర్ వేశారు. తన అంచనా ప్రకారం ఏడాదిలోపే ప్రభుత్వం కూలిపోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో గుజరాత్‌లోని అదానీ ఓడరేవులో పట్టుబడిన మాదకద్రవ్యాల సంగతేంటి? అని ప్రశ్నించారు. పంజాబ్‌లోని

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు..

కేంద్రం కీలక నిర్ణయం



- నాలుగేళ్ల తర్వాత బయటకు వెళ్లాల్సిన 75 శాతం మందికి వెసులుబాటు
- పొడిగింపు తర్వాతా శాశ్వత సర్వీసుకు అవకాశం
- ప్రతిభ ఆధారంగా శాశ్వత నియామకాలు
- రాత పరీక్ష తర్వాతే శారీరక పరీక్ష.. నైపుణ్య ధ్రువపత్రాలు
- తొలి బ్యాచ్ సర్వీసు గడువు డిసెంబరులో ముగింపు

డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తా"..

ఎన్నికల ఫలితాలతో స్వరం మార్చిన ట్రంప్

- అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఘోర పరాజయం
- హౌస్, సెనెట్ రెండింటినీ కైవసం చేసుకున్న డెమోక్రాట్లు
- ఫలితాల తర్వాత దిగొచ్చిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



ఢిల్లి : అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఓటర్లు రిపబ్లికన్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పారు. ఎన్నికల ఫలితాలకు ముందు వరకు డెమోక్రాట్లు ప్రవేశపెట్టే ప్రతీ బిల్లును వీటో చేస్తానని గర్జించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఘోర పరాజయం తర్వాత అనూహ్యంగా స్వరం మార్చారు. దేశ శ్రేయస్సు కోసం డెమోక్రాట్లతో కలిసి పనిచేయడానికి సిద్ధమని ప్రకటించారు. "ఈ ఎన్నికల్లో నేను బ్యాలెట్‌పై లేను, ఒకవేళ ఉండుంటే మేము భారీ మెజారిటీతో గెలిచేవాళ్లం" అని వ్యాఖ్యానించారు ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు అంచనాలకు మించి ప్రతినిధుల సభ (హౌస్), సెనెట్ రెండింటినీ కైవసం చేసుకోవడంతో ట్రంప్ ఈ మేరకు దిగిరాక తప్పలేదు. ఎన్బీసీ న్యూస్ అంచనాల ప్రకారం, 435 స్థానాలున్న ప్రతినిధుల సభలో డెమోక్రాట్లు 256 సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. అదేవిధంగా, 100 మంది సభ్యులున్న సెనెట్‌లో కనీసం 54 స్థానాలు దక్కించుకుని స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించారు. మిగతా..2లో

తుపానుకు దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు



- తుపాను వల్ల దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరణను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అమరావతి: మురసు తుపాను దెబ్బకు దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 163 కిలోమీటర్ల మేర ప్రధాన జిల్లా, రాష్ట్ర రహదారులు దెబ్బతిన్నాయని తెలిపారు.

కరవు కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించండి

కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

- కరవు పరిస్థితులపై కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం
- రాష్ట్రానికి ప్రత్యేక సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి
- వీబీ జీ రామ్ జీ పథకం పనిదినాలు 200కి పెంచాలని కోరిన సీఎం
- కరవు బాధితులకు డ్రాట్ కార్డులు, జేజేఎం విస్తరణకు సహకరించాలని వినతి
- పంటల బీమా పరిహారం త్వరగా చెల్లించేలా చూడాలని సూచన



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ రంగం కుదేలైన నేపథ్యంలో, రైతులను, ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో కరవు తీవ్రతను అంచనా వేసేందుకు పర్యటించిన కేంద్ర అంతర మంత్రిత్వ శాఖల బృందం (ఐఎంసీటీ) బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న ఉపశమన చర్యలను సీఎం వారికి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను కేంద్ర బృందానికి వివరిస్తూ, "ఒకవైపు తీరప్రాంతం తుఫాన్లతో నష్టపోతుంటే, మరోవైపు రాయలసీమ, మిగతా..2లో

మురసు తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో

ముమ్మరంగా సహాయక చర్యలు



- తుఫాన్ బాధితలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత భరోసా కల్పించారు.
- వారంలో వచ్చిన రెండు తుఫాన్‌లను ప్రభుత్వం యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొందని పేర్కొన్నారు.

అమరావతి, నవంబరు 4 : తుఫాన్ బాధితలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత భరోసా కల్పించారు. వారం వ్యవధిలో వచ్చిన మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

మురసు తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

రెండు తుఫాన్‌లను తమ ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొందని పేర్కొన్నారు. ఏపీ సచివాలయంలో ఈరోజు (బుధవారం) తుఫాన్ సహాయక చర్యలపై హోంమంత్రి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో పలు కీలక అంశాలపై హోం మంత్రి దిశానిర్దేశం చేశారు.

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి..

తుఫాన్‌ల ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్వరితగతిన సహాయం అందిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో వెంటనే కేంద్ర బృందాలను పంపినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపారు. మురసు తుఫాన్ ముప్పు ఎదుర్కొన్న 7 జిల్లాల్లోని 465 గ్రామాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశామని వెల్లడించారు. భారీ వర్షాలు, వరదల వేళ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.

పొంగుతున్న వాగులను దాటవద్దు..

కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటలూ పరిస్థితులను పర్యవేక్షించాలని హోంమంత్రి సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, రహదారులు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని హోంమంత్రి అనిత మార్గనిర్దేశం చేశారు.

డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్.. 2,721 పోస్టులతో నోటిఫికేషన్ జారీకి ఛాన్స్

స్వీకరణ, పరీక్షల తేదీలు, సిలబస్ గురించి అధికారులు వివరణ ఇవ్వనున్నారు. ఈ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్లు 931, స్కూల్ అసిస్టెంట్లు (స్పెషల్ ఎడ్యుకేషన్) 255, సెకండరీ గ్రేడ్ టీచర్స్ 1231, ఎస్‌జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 304 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 342 పోస్టులను ఏపీ విద్యాశాఖ భర్తీ చేసిన విషయం తెలిసిందే.

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈరోజు (బుధవారం) బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో ఏ100 వేడుకలు, తెలంగాణ డీప్‌టెక్ లీడర్‌షిప్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరై, మాట్లాడారు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని మార్గనిర్దేశం చేశారు.

డీప్‌టెక్ అభివృద్ధికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలు..

డీప్‌టెక్ అభివృద్ధికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని భట్టి విక్రమార్క వెల్లడించారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, బయోటెక్, ఏరోస్పేస్ రంగాల సమన్వయంతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.యువ స్టార్టప్‌లకు ఉమ్మడి పరీక్షా కేంద్రాలు, సులభతర ధ్రువీకరణ విధానాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం, పరిశ్రమలు అండగా నిలవాలని అన్నారు. విజయవంతమైన ప్రయోగాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగం, విద్యుత్ నిల్వ, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థల్లో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించాలని చెప్పుకొచ్చారు.

డీప్‌టెక్ రంగం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు..

వైద్య రంగంలో వ్యాధులను ముందుగానే గుర్తించే ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి రావాలని భట్టి విక్రమార్క అభిలాషించారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సాంకేతిక ఉత్పత్తుల రూపకల్పన దశ నుంచే సామాన్యులకు అందుబాటులోని ధరలను దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. డీప్‌టెక్ రంగం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకత పెంపునకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని సూచించారు. ఆవిష్కరణల ఫలితాలు ప్రజల ఆదాయాల పెరుగుదల, మెరుగైన ప్రభుత్వ సేవలు, ఉపాధి అవకాశాల రూపంలో కనిపించాలని పేర్కొన్నారు. భారతీయ ఆలోచనలు, ఆవిష్కరణలు ప్రపంచస్థాయి పారిశ్రామిక సంస్థలుగా ఎదగాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

పోలవరం-బనకచర్ల లింక్‌పై రేవంత్ సర్కార్ ద్వంద్వ వైఖరి

ఈ విషయం ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాలతో మరోసారి బహిర్గతమైందని ఆమె విమర్శించారు. ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో రాష్ట్ర అధికారులు గోదావరి - కావేరి నదుల అనుసంధానాన్ని సమ్మక్క సాగర్ నుంచి చేపట్టాలని కోరుతుంటే... మరోవైపు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సమ్మతి తెలపడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కవిత ఆరోపించారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని, 2024లోనే తెలంగాణ జాగృతి తరపున తాము దీనిని వ్యతిరేకించామని గుర్తుచేశారు. "రాష్ట్రానికి హక్కుగా దక్కాల్సిన 250 టీఎంసీల గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు 'గురుదక్షిణ'గా చెల్లించుకుంటున్నారు" అని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదంతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకెళ్లేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని కవిత హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై కేంద్రం జరిపే అన్ని సంప్రదింపుల నుంచి తెలంగాణ తక్షణమే వైదొలగాలని, ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వెంటనే లేఖ రాయాలని ఆమె డిమాండ్ చేశారు.

మహిళా కండక్టర్ ప్రవళిక మృతి.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొన్నం

అక్టోబర్ 25న మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న బస్సులో టికెట్ విషయంలో ప్రయాణికురాలు బానోతు మౌనికతో ప్రవళికకు వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద ప్రయాణికురాలు... ప్రవళికను కదులుతున్న బస్సులోంచి బయటకు తోసేసింది. దీంతో బస్సు వెనుక చక్రాల కింద పడి ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. ప్రవళిక మృతికి నిరసనగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం బస్సుల బంద్‌కు, రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కావాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.

మియాపూర్ భూములు అమ్మొద్దు, పేదలకు పంచివ్వండి: కేటీఆర్

మియాపూర్ 550 ఎకరాల భూమిని అమ్మవద్దన్న కేటీఆర్



హైదరాబాద్: మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమి వస్తే అమ్మేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆ భూములను అమ్మి సొమ్ము చేసుకోవాలని చూడకుండా, పేదలు, అమరవీరులు, ఉద్యమకారులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఈరోజు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... "మియాపూర్‌లోని 550 ఎకరాల్లో 200 ఎకరాలు పేదల ఇళ్లకు, 100 ఎకరాలు అమరవీరులకు, మరో 100 ఎకరాలు ఉద్యమకారులకు కేటాయించండి. మిగిలిన భూమిలో పాఠశాలలు, కాలేజీలు కడితే మనస్ఫూర్తిగా స్వాగతిస్తాం" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఏడాదిలోపే కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఈ భూముల వ్యవహారాలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చే చిత్తశుద్ధి ఉందా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎక్కడో 80 కిలోమీటర్ల దూరంలోని ఎర్రవెల్లిలో కాకుండా, హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న మియాపూర్‌లోనే అమరవీరులకు ఇళ్లు కట్టివ్వాలని సవాల్ విసిరారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో జరుగుతున్న స్కాంలో భాగస్వాములైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పారిశ్రామికవేత్తలను ఆయన హెచ్చరించారు.

"డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తా".. ఎన్నికల ఫలితాలతో స్వరం మార్చిన ట్రంప్

మొదటి పేజీ తరువాయి

ధరలు తగ్గిస్తానని, ప్రజల జీవితాలను సులభతరం చేస్తానని 2024 ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ట్రంప్, ఆ తర్వాత ఆ హామీలను పక్కనపెట్టారు. అమెరికాను గొప్పగా మార్చేందుకు టారిఫ్‌లు విధించడం, ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు కోసం యుద్ధానికి దిగడం, వైట్‌హౌస్ సుందరీకరణ వంటి భారీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇవే ఆయన పట్ల ప్రజాగ్రహానికి కారణమయ్యాయి. రిపబ్లికన్లకు కంచుకోటలైన టెక్సాస్, కాన్సాస్, దక్షిణ కరోలినా వంటి రాష్ట్రాల్లో పార్టీ ఓటమి పాలుకావడం ఆయన అంచనాలను తీవ్రంగా దెబ్బతీసింది. కాన్సాస్‌లో 95 ఏళ్ల రిపబ్లికన్ల గుత్తాధిపత్యానికి తెరదించుతూ డెమొక్రాట్ అభ్యర్థి ఆడమ్ హామిల్టన్ సెనెటర్‌గా గెలిచారు. టెక్సాస్ గవర్నర్‌గా హినా హినోజోసా ఎన్నికవడంతో 36 ఏళ్ల రిపబ్లికన్ పాలనకు ముగింపు పడింది. ట్రంప్ స్వయంగా ఎంపిక చేసిన అభ్యర్థులు సైతం ఓడిపోవడం ఆయనకు వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బ. ఈ ఓటమితో పార్టీపై ట్రంప్ పట్టు సడలుతుందని, ఆయనను వ్యతిరేకించే వారి సంఖ్య పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధ్యక్షుడిగా మిగిలిన రెండేళ్లలో ఆయన దూకుడుకు కళ్లెం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఫలితాల తర్వాత 'పొలిటికో'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో



ట్రంప్ మాట్లాడుతూ, "రెండేళ్ల పాటు ప్రతీదాన్నీ వీటో చేస్తూ కూర్చోవాలని నేను అనుకోవడం లేదు. దేశానికి మంచి జరిగేలా చూసేందుకు డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తాం" అని తెలిపారు. అయితే, డెమొక్రాట్లు మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. ప్రతినిధుల సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్న హకీమ్ జెఫ్రీస్ మాట్లాడుతూ, "మేము కీలకమైన మార్పులు తీసుకురావాల్సి ఉంది. ఇప్పుడున్న వ్యవస్థలు సరిగా లేవు. అమెరికా ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చే కాంగ్రెస్ కావాలి" అని స్పష్టం చేశారు. దీంతో రాబోయే రెండేళ్లలో ట్రంప్ పాలన ఎలా సాగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

తుపానుకు దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు

మొదటి పేజీ తరువాయి

రెండు చోట్ల స్కౌర్స్, నాలుగు చోట్ల రోడ్డు కోతలు, 5 కల్వర్టు పనులకు నష్టం వాటిల్లినట్లు గుర్తించామని అన్నారు. 201 చెట్లు నేలకూలగా వాటిని పూర్తిగా తొలగించినట్లు వెల్లడించారు. 73 ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయాలు ఏర్పడగా ఇప్పటికే 34 చోట్ల రాకపోకలను పునరుద్ధరించామని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 66.600 కిలోమీటర్లు, పశ్చిమగోదావరిలో 38.572 కిలోమీటర్లు, ప్రకాశంలో 3.600 కిలోమీటర్లు, పల్నాడులో 1.386 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని మంత్రి వివరించారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.16.66 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.126.70 కోట్లు మొత్తం రూ.143.36 కోట్ల నిధులు అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపడుతూ ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా పునరుద్ధరణ పనుల్లో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉంటాలి : మురసు తుపాను, భారీ వర్షాల వేళ వరద ముప్పు నివారణకు అప్రమత్తంగా ఉండాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి వరద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, పంట పొలాల్లో నిలిచిన నీటిని కెనాల్స్, డ్రైన్ల ద్వారా బయటకు పంపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మురసు తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని డ్రైన్లు గరిష్ఠ నీటిమట్టాన్ని మించి ప్రవహిస్తుండటంతో ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. బుడమేరు, ఎర్రకాలువ, గోనెలవాగు, తమ్మిలేరు, ఏలేరు, రిజర్వాయర్లకు ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగుల నుంచి ప్రకాశం బ్యారేజీకి 71 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని తెలిపారు. బుడమేరు క్యాచ్‌మెంట్ ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని బుడమేరు డైవర్షన్ కెనాల్ ద్వారా కృష్ణా నదిలోకి



తరలిస్తున్నామని వివరించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకుని వరద నిర్వహణ చేపట్టాలని సూచించారు. విజయవాడలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ఎనికేపాడు నుంచి 3 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి తరలిస్తున్నట్లు తెలిపారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని, తూర్పుగోదావరి జిల్లాలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

కరవు కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించండి: కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

ఇతర ప్రాంతాలు ఎల్ నినో ప్రభావంతో తీవ్ర కరవు కోరల్లో చిక్కుకున్నాయి" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సాధారణం కంటే అత్యంత తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని, సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసానికి కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతంగా అనంతపురం జిల్లా నిలిచిన విషయాన్ని ఆయన బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 412 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించామని, పంట నష్టాలపై పూర్తిస్థాయి అంచనాలతో వారం రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

వ్యవసాయానికి అండగా కీలక పథకాల విస్తరణ

కరవు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ఉపాధిని, వ్యవసాయాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి క్షేత్రస్థాయిలో మానవ వనరుల అవసరం ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో 'వీబీ జీ రామ్ జీ' పథకం కింద పనిదినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. ఈ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానించడం



ద్వారా రైతులకు కూలీల కొరత తీరడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు. కరవు కారణంగా రైతుల ఆదాయం పూర్తిగా పడిపోయిందని, గతంలో తీవ్ర కరవు వచ్చినప్పుడు రాయలసీమలో పది ఎకరాల రైతులకు కూడా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకున్నామని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన కరవు బాధిత కుటుంబాలకు 'డ్రాట్ కార్డులు' జారీ చేసే అంశాన్ని పరిశీలించి, కేంద్ర సహకారంతో నిత్యావసరాలను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు, రైతుల వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు కేంద్రం తోడ్పాటునందించాలని కోరారు.

జల్ జీవన్ మిషన్‌తో శాశ్వత పరిష్కారం

వర్షాభావంతో భూగర్భ జలమట్టాలు ప్రమాదకరంగా పడిపోయాయని, కొత్తగా ఎన్ని బోర్లు వేసినా నీళ్లు పడటం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం తాత్కాలిక నీటి సరఫరా చర్యలతో సరిపెట్టకుండా, శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇందుకోసం 'జల్ జీవన్ మిషన్' (జేజేఎం) పథకాన్ని మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, అనుసంధానం వంటి పనులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమా పరిహారాన్ని త్వరగా అందించడం అత్యవసరమని అన్నారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం లేకుండా, వీలైనంత త్వరగా పరిహారం రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా కేంద్రం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది రైతులకు తదుపరి పంటకు పెట్టుబడిగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈనెల 2, 3 తేదీల్లో కేంద్ర బృందం రెండు టీమ్‌లుగా విడిపోయి కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పర్యటించింది. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక, తమ క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా 15 రోజుల్లో కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని ఐఎంసీటీ సభ్యులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించే సహాయంపై నిర్ణయం తీసుకోనుంది.

ప్రధాని మోదీ 'దేశద్రోహి' అని ఐదు నిమిషాల్లోనే నిరూపిస్తా

మొదటి పేజీ తరువాయి

సంగ్రూర్‌లో జరిగిన 'ఇన్సాఫ్ ర్యాలీ'లో రాహుల్ గాంధీ ఈ మేరకు ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "నేను అమిత్ షాను ఒక్కటే అడగాలనుకుంటున్నా. అదానీ ఓడరేవులో పట్టుబడిన మాదకద్రవ్యాల సంగతేంటి? ఆ విషయంలో మీరు తీసుకున్న చర్యలేమిటి? అక్కడ పట్టుబడిన వేల కిలోల మాదకద్రవ్యాలు, హెరాయిన్ ఏమయ్యాయి? మీరు శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారు. నిజానికి, మీరు జైళ్లలో ఉన్న గ్యాంగ్‌స్టర్లకు ఆశ్రయం కల్పిస్తున్నారు. అమిత్ షా తన గ్యాంగ్‌స్టర్లను ప్రోత్సహిస్తున్నారని దేశం మొత్తానికి తెలుసు. మాదకద్రవ్యాల గురించి, శాంతిభద్రతల గురించి మాట్లాడకండి. ఒకవేళ మీరు శాంతిభద్రతల గురించి మాట్లాడాలనుకుంటే, మణిపూర్‌లో ఏం జరుగుతుందో దేశానికి చెప్పండి."

'కేవలం ఐదునిమిషాల్లోనే దేశద్రోహి అని నిరూపిస్తా'

తనతో చర్చకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విసిరిన సవాల్ గురించి రాహుల్ ప్రస్తావించారు. "నాతో ముఖాముఖి చర్చకు రావాలని నరేంద్ర మోదీకి సవాలు విసిరాను. ఆ చర్చకు మధ్యవర్తిగా ఎవరినైనా (న్యాయనిర్ణేతగా) ఎంచుకోవచ్చునని చెప్పాను. ఒకవేళ మోదీ నాతో చర్చకు కూర్చుంటే, ఐదు నిమిషాల్లోనే, ఆయన ఒక 'దేశద్రోహి' అని, ఆయన్ను డోనాల్డ్ ట్రంప్ నియంత్రిస్తున్నారని నేను నిరూపించగలను" రాహుల్ గాంధీ ఆరోపించారు.

పంజాబ్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

మరోవైపు, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామని భగవంత్ మాన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. వారు ఎక్కడ నిర్మూలించారు? పంజాబ్‌లో ఏ ఒక్క ప్రాంతం నుంచైనా వారు డ్రగ్స్‌ను తొలగించగలిగారా? ఈ సమస్యను అంతం చేసే సామర్థ్యం వారికి అస్సలు లేదు. అంతేకాదు, చాలా ఏళ్ల క్రితం, నేను మొదటిసారి పంజాబ్‌ను సందర్శించినప్పుడు, మాదకద్రవ్యాల సమస్య విస్తరిస్తోందని చెప్పాను. అప్పుడు ప్రతిపక్షాలైన బీజేపీ, అకాలీ దళ్, ఇతర పార్టీలు, 'రాహుల్ గాంధీకి పంజాబ్ గురించి ఏమీ తెలియదు, రాష్ట్రంలో డ్రగ్స్ సమస్య ఏమీ లేదు' అని వాదించాయి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పంజాబ్‌లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ప్రముఖ పంజాబీ గాయకుడు



సిద్ధూ మూసేవాలాను పగటి పూట అందరూ చూస్తుండగానే హత్యం చేయడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. పంజాబ్, దేశం కోసం పనిచేయాలని ఆశించే ఎవరినైనా బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, చివరకు పగటిపూట అందరి కళ్లముందే కాల్చి చంపడం జరుగుతోందని ఆరోపించారు. పంజాబ్ ప్రజలకు తమకోసం పనిచేసే ప్రభుత్వం కావాలని, ఢిల్లీ నుంచి నడిపించే ఆప్ లాంటి సర్కార్ కాదంటూ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. యువతకు ఉద్యోగాలు, డ్రగ్స్ రహిత పంజాబ్ కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాహుల్ పిలుపునిచ్చారు.

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు.. కేంద్రం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిర్ణయం ప్రకారం, నాలుగేళ్ల సేవ తర్వాత సాధారణ విధానంలో శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళ్లు పనిచేసే అవకాశం లభించనుంది. ఈ పొడిగించిన సేవ పూర్తయ్యాక కూడా ప్రతిభ ఆధారంగా సాధారణ సైనిక విభాగంలో చేరేందుకు అవకాశం కల్పిస్తామని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి వెల్లడించారు. అగ్నిపథ్ పథకం 2022లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ పథకం కింద సైన్యం, నౌకాదళం, వాయుసేనల్లో నాలుగేళ్ల కాలానికి నియామకాలు చేపడుతున్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మందిని ప్రతిభ, సైనిక దళాల అవసరాల ఆధారంగా సాధారణ సర్వీసులో కొనసాగించే అవకాశం ఉంది. మిగిలినవారు విధుల నుంచి వైదొలగాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో వారికి అదనపు సేవా అవకాశం లభించనుంది. నియామక ప్రక్రియలోనూ మార్పులు ప్రకటించారు. ఇకపై శారీరక పరీక్షకు ముందుగా రాత పరీక్ష నిర్వహించనున్నారు. సైన్యంలో పనిచేసిన సమయంలో అగ్నివీరులు పొందిన శిక్షణ, నైపుణ్యాలను గుర్తిస్తూ ధ్రువపత్రాలు కూడా అందించనున్నారు. తొలి బ్యాచ్‌లో సుమారు 18 వేల మంది అగ్నివీరుల నాలుగేళ్ల సర్వీసు గడువు 2026 డిసెంబరులో ముగియనుండటంతో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.



ఆలోచన చేయలేదని పేర్కొన్నారు.

తెలంగాణలో కులగణన చేశాం..

సదర్ సమ్మేళనం నిర్వహణకు తమ ప్రభుత్వంలో రూ.5 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో తాము కులగణన చేసి చూపించామని ఉద్ఘాటించారు. రాష్ట్ర మోడల్‌ను దేశం అనుసరించేలా కులగణన నిర్వహించామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని తెలిపారు. ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలిగా నియమించామని ప్రస్తావించారు. యాదగిరి గుట్ట గోశాలలో గోసంరక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే యాదవులకు దక్కాల్సిన వాటా వారికి దక్కేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ ప్రగతిలో యాదవుల భాగస్వామ్యం అవసరం

తమ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని.. ఇందుకు యాదవ సోదరుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లకొండ అని ప్రస్తావించారు. యాదవ సోదరుల సహకారంతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమ్రి రెండెక్షి

మణుగూరు డిపో కండక్టర్ ప్రవళిక మృతి పట్ల మంత్రి కోమటిరెడ్డి దిగ్భ్రాంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : మణుగూరు డిపో కండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి పట్ల రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్ట గూడెం వద్ద గత నెల 25న చిల్లర విషయంలో జరిగిన గొడవలో మణుగూరు డిపో ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది.

గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ --2026కు యువ ఆవిష్కర్తలకు ఆహ్వానం

వినూత్న ఆలోచనలకు రూ.50 లక్షల వరకు నగదు పురస్కారాలు.. డిసెంబర్ 11న జాతీయ గ్రాండ్ ఫైనల్



పఠాన్ చేరు, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): యువతలో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్-2026 నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచే యువ ఆవిష్కర్తలకు రూ.50 లక్షల వరకు నగదు పురస్కారాలు అందించనున్నారు. విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించి, వాటిని విజయవంతమైన వ్యాపార వెంచర్లుగా తీర్చిదిద్దుకునేందుకు ఈ కార్యక్రమం చక్కటి అవకాశాన్ని కల్పిస్తోంది. 10 నుంచి 12వ తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 2025 నుంచి పట్టభద్రులైన వారు ఈ పోటీలో పాల్గొనవచ్చు. విజేతలకు నగదు బహుమతులతో పాటు నిపుణుల మార్గదర్శకత్వం, వెంచర్ కోచింగ్, ఇంక్యుబేషన్ అవకాశాలు, దేశంలోని స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో ప్రవేశం కల్పించనున్నారు. సీనియర్ ట్రాక్‌లో రూ.2 లక్షల వరకు బహుమతులు, గీతం ఐ-టిబీఐలో ఆరు నెలల ఇంక్యుబేషన్ సదుపాయం కల్పిస్తారు. జూనియర్ ట్రాక్‌లో ఏడాది పాటు కోచింగ్ అందించడంతో పాటు ఉత్తమ సామాజిక ప్రభావ అవార్డు, లెవెబాస్ జాన్సన్ పీపుల్స్ ఛాయిస్ అవార్డు, డాక్టర్ జీవీవీ రావు యంగ్ ఇంజినీర్ డ్రీమర్ అవార్డులను ప్రదానం చేయనున్నారు. క్లైమేట్ టెక్, సుస్థిరత, వ్యవసాయం, ఫుడ్ టెక్, ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, డీప్ టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, క్రీడలు, ఫిట్‌నెస్ తదితర రంగాలలో ఆవిష్కరణలకు అవకాశం కల్పిస్తున్నారు. నవంబర్ 7వ తేదీలోగా జీఐసీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. నవంబర్ 20, 21 తేదీల్లో ఆన్‌లైన్ సెమీ ఫైనల్స్, డిసెంబర్ 11న గీతం హైదరాబాద్‌లో జాతీయ గ్రాండ్ ఫైనల్ నిర్వహించనున్నారు. మరిన్ని వివరాలకు 90630 65811, 83283 34930 నంబర్లను సంప్రదించవచ్చు. అలాగే స్రఅఎఏస్రత్ఱుఎ.వఎబ కు ఈ-మెయిల్ చేయవచ్చు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కీలక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

అమీన్‌పూర్‌లో కొత్త సర్కిల్ కార్యాలయానికి రూ.6 కోట్లు

పలు ప్రాంతాల్లో డ్రైనేజీ పనులపై చర్చ



సైబరాబాద్, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) 9వ సాధారణ స్టాండింగ్ కమిటీ, జనరల్ బాడీ సమావేశాలు ఎంఏ అండ్ యుడి కార్యదర్శి (హెచ్ఎండిఏ పరిధి), సీఎంసీ ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాలలో సీఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగరంలో పౌర మౌలిక సదుపాయాల అభివృద్ధి, వర్షపు నీటి పారుదల వ్యవస్థ బలోపేతం, పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు ప్రతిపాదనలను సమావేశంలో పరిశీలించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్‌కు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో కొత్త కార్యాలయ భవన నిర్మాణ ప్రతిపాదనను పరిశీలించారు. అలాగే నెరెల్ల చెరువు నుంచి ముండి కుంట చెరువు వరకు 320-400 మీటర్లు, 580-1050 మీటర్ల పరిధిలో వర్షపు నీటి కాలువల పునర్నిర్మాణానికి రూ.6 కోట్లు కేటాయించే ప్రతిపాదనను చర్చించారు. కొండాపూర్‌లోని సంతోష్ ధాబా వద్ద నీటి నిల్వ సమస్యను పరిష్కరించడం దీని ప్రధాన ఉద్దేశం. కూకట్‌పల్లి జోన్ పరిధిలో దుర్గం చెరువు నుంచి మల్కం చెరువు వైపు దిగువ ప్రాంతంలో 730-902 మీటర్ల మేర డ్రైయిన్ పునర్నిర్మాణానికి రూ.5.95 కోట్లు, చందానగర్‌లో ఏ1 బ్యాటరీస్ పక్క నుంచి శ్రీదేవి థియేటర్ వెనుక ప్లాట్ నంబర్ 1-35/4 వరకు ఓపెన్ స్టార్మ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణానికి రూ.5.99 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పరిశీలించారు. అదేవిధంగా సిఎంసీ లో విలీనమైన పూర్వ పట్టణ స్థానిక సంస్థలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, శానిటరీ రిసోర్స్ పర్సన్ల వేతనాల పెంపు ప్రతిపాదనను కూడా పరిశీలించారు. ప్రభుత్వ ఆమోదం పెండింగ్‌లో ఉండగా, 2026 నవంబర్ 1 నుంచి సవరించిన ప్రాథమిక వేతనాలను తాత్కాలికంగా అమలు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు నగరాభివృద్ధి, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదల, కార్మికుల సంక్షేమానికి దోహదపడనున్నాయి.

రాజీవ్ గృహకల్పలో ఆక్రమమాల తొలగింపు జేసీబీలతో కూల్చివేసిన మున్సిపల్ సిబ్బంది



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. ప్రజల రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న బాత్‌రూమ్‌లు, ప్రహరీ గోడలను మున్సిపల్ సిబ్బంది జేసీబీ యంత్రాల సహాయంతో గురువారం తొలగించారు. కాలనీలోని ప్రధాన రహదారిపై కొంతమంది నివాసితులు ఆక్రమణలకు పాల్పడి ప్రహరీ గోడలు, బాత్‌రూమ్‌లను నిర్మించుకోవడంతో రోడ్డు ఇరుకుగా మారి కాలనీవాసులు, వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కాలనీవాసుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు స్పందించిన మున్సిపల్ అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను గుర్తించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది జేసీబీలతో ఘటనా స్థలానికి చేరుకుని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. రహదారి ఆక్రమణలను పూర్తిగా తొలగించి, మార్గాన్ని సుగమం చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ... "ప్రజా ప్రతినిధులు, ప్రజలు సౌకర్యార్థం కేటాయించిన రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. భవిష్యత్తులో కూడా కాలనీల్లో ఆక్రమణలకు పాల్పడితే ముందస్తు నోటీసులు లేకుండానే తొలగిస్తాం. సజావుగా రాకపోకలు సాగించేందుకు ప్రజాలందరూ సహకరించాలి" అని హెచ్చరించారు.

ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి

ముదిరాజుల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని గుర్తించి న్యాయం చేయాలి

ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలి

తెలంగాణ ముదిరాజుల ఆత్మగౌరవ పోరాట సంఘం



హైదరాబాద్, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ముదిరాజుల ఆత్మగౌరవ పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ముదిరాజ్ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ వెనుకబాటుతనాన్ని ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన తగిన ప్రాధాన్యత కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాలలో సముచిత అవకాశాలు కల్పించాలని అన్నారు. ప్రస్తుతం బీసీ-డీ కేటగిరీలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏలోకి మార్చడం ద్వారా సామాజిక న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముదిరాజుల డిమాండ్‌పై మంత్రివర్గ ఉపసంఘం ద్వారా అధ్యయనం చేయిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఆ హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. బీసీ కమిషన్ కూడా ఈ అంశంపై సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాది, తెలంగాణ ముదిరాజుల ఆత్మగౌరవ పోరాట సంఘం అధ్యక్షుడు పిట్టల భూమేష్, బీసీఎఫ్ అధ్యక్షుడు నాగనమని చెన్నా రాములు, మహాజన ఫ్రంట్ తెలంగాణ అధ్యక్షుడు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి క్రూర వెంకటయ్య, బీసీఎఫ్ మహిళా విభాగం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు రత్నకుమారి, కమిటీ సభ్యుడు సందుల కృష్ణ, బీసీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇన్ రాజు, లోకపోయిన రమణ ముదిరాజ్, గుమ్మడి శ్రీశైలం, తెలంగాణ పోలీస్ ఫోరం అధ్యక్షుడు, దోమలగూడ ఇన్‌చార్జి యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ముదిరాజుల హక్కులు, ఆత్మగౌరవ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని, తమ న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

మందుల దుకాణాలపై నిఘా ఏదీ

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంకెన్నాళ్లు?

138 మెడికల్ షాపుల లైసెన్సుల సస్పెన్షన్ ఒక హెచ్చరిక మాత్రమే.. ఔషధ నియంత్రణలో అడపాదడపా తనిఖీలు కాదు, నిరంతర పర్యవేక్షణ.. ఉల్లంఘనలకు కఠిన శిక్షలు..

అధికారులకూ జవాబుదారీతనం తప్పనిసరి!

సంపాదకీయం ।వనం రామకృష్ణ



మందుల దుకాణాలపై నిఘా ఏదీ? ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంకెన్నాళ్లు?

ఒక మనిషి అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు వైద్యుడిపై నమ్మకం ఉంచుతాడు. ఆయన రాసిన మందులను మెడికల్ షాపులో కొనుగోలు చేసేటప్పుడు ఆ ఔషధాల నాణ్యతపైనా, వాటిని విక్రయించే వ్యక్తిపైనా విశ్వాసం పెంచుకుంటాడు. ఆ నమ్మకమే వైద్య వ్యవస్థకు పునాది. అలాంటి మందుల దుకాణాలే నిబంధనలను తుంగలో తొక్కితే, ప్రజారోగ్యానికి రక్షణ ఎక్కడ? ప్రాణాలు నిలబెట్టాల్సిన ఔషధాలే ప్రమాదంగా మారితే సామాన్యుడు ఎవరిని ఆశ్రయించాలి తెలంగాణలో 138 మెడికల్ షాపుల లైసెన్సులను సస్పెండ్ చేసిన పరిణామం ఈ ప్రశ్నలను మరోసారి ముందుకు తెచ్చింది. ఇది కొన్ని దుకాణాల ఉల్లంఘనల సమస్య మాత్రమే కాదు.. రాష్ట్ర ఔషధ నియంత్రణ వ్యవస్థ పనితీరుపై సమీక్ష జరగాల్సిన సందర్భం.

మందుల విక్రయం కాదు.. ప్రాణాల బాధ్యత!

మెడికల్ షాపు అంటే నాలుగు గోడల మధ్య నడిచే సాధారణ వ్యాపారం కాదు. అక్కడ విక్రయించే ప్రతి మాత్ర వెనుక ఒక రోగి ఆశ ఉంటుంది. ప్రతి ఇంజెక్షన్ వెనుక ఒక ప్రాణాన్ని కాపాడాలన్న వైద్యుడి ప్రయత్నం ఉంటుంది. అందుకే ఔషధాల విక్రయానికి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు రూపొందించింది. అర్హత కలిగిన ఫార్మసిస్టు పర్యవేక్షణ, మందుల సరైన నిల్వ, గడువు తేదీల పరిశీలన, కొనుగోలు--విక్రయ రికార్డుల నిర్వహణ తప్పనిసరి చేసింది. అయినప్పటికీ కొన్ని చోట్ల ఫార్మసిస్టుల గైర్హాజరు, ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి ఉల్లంఘనలు వెలుగుచూస్తుండటం ఆందోళనకరం. నిబంధనలు తెలియకపోవడం ఒక కారణమైతే, తెలిసి కూడా ఉల్లంఘించడం మరింత తీవ్రమైన తప్పిదం. లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే వ్యాపార ధోరణికి అడ్డుకట్ట వేయాల్సిందే.

చీటీ లేకుండా మందులివ్వడం.. భవిష్యత్తుకు ముప్పు!

జ్వరం, జలుబు, దగ్గు వంటి చిన్న సమస్యలకే వైద్యుడిని సంప్రదించకుండా మెడికల్ షాపుకు వెళ్లి మందులు కొనుగోలు చేసే అలవాటు సమాజంలో పెరుగుతోంది. కొందరు రోగి చెప్పిన లక్షణాలను బట్టి దుకాణదారులే మందులు సూచించడం మరింత ప్రమాదకరం. ముఖ్యంగా యాంటీబయాటిక్స్‌ను అవసరం లేకుండా, సరైన మోతాదు పాటించకుండా వాడటం వల్ల యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) పెరుగుతోంది. ఫలితంగా సాధారణ ఇన్ఫెక్షన్లకు సైతం మందులు పనిచేయని పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది.



మందుల దుకాణాలపై నిఘా ఏదీ? ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంకెన్నాళ్లు?

138 షాపులపై చర్య.. అసలు ప్రశ్నలకు సమాధానమేది?

ఉల్లంఘనలకు పాల్పడిన దుకాణాలపై లైసెన్సులు సస్పెండ్ చేయడం స్వాగతించదగిన చర్య. అయితే ఈ చర్యలతోనే సమస్య పరిష్కారమైందని భావించలేం. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని మెడికల్ షాపులు పనిచేస్తున్నాయి? వాటిలో ఏటా ఎన్ని తనిఖీలకు గురవుతున్నాయి? తనిఖీల్లో ఎలాంటి ఉల్లంఘనలు బయటపడుతున్నాయి గతంలో హెచ్చరికలు పొందిన దుకాణాలు మళ్లీ అదే తప్పిదాలకు పాల్పడుతున్నాయా? సస్పెన్షన్‌కు గురైన 138 దుకాణాల్లో ఉల్లంఘనల స్వరూపం ఏమిటి ప్రజలకు కలిగిన ప్రమాదం ఎంత? వంటి వివరాలను ప్రభుత్వం పారదర్శకంగా వెల్లడించాలి. అయితే లైసెన్సు సస్పెన్షన్‌కు గురైన ప్రతి దుకాణం నకిలీ లేదా నాసిరకం మందులు విక్రయించిందని భావించడం సరికాదు. ఏ దుకాణం ఏ నిబంధనను ఉల్లంఘించిందో స్పష్టంగా తెలియజేయాలి. తప్పిద తీవ్రతను బట్టి చర్యలు తీసుకోవాలి. నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేస్తున్న వారిని అనవసరంగా వేధించకుండా, ఉద్దేశపూర్వకంగా ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

మందుల నాణ్యతపై రాజీ పడితే మూల్యం ప్రాణాలే!

ఔషధాల నాణ్యత కేవలం తయారీ సంస్థ బాధ్యతతో ముగిసిపోదు. తయారీ కేంద్రం నుంచి పంపిణీదారుడు, అక్కడి నుంచి మెడికల్ షాపు, చివరకు రోగి చేతికి చేరేవరకు ప్రతి దశలోనూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి. కొన్ని ఔషధాలకు నిర్దిష్ట ఉష్ణోగ్రతల్లో నిల్వ చేయడం తప్పనిసరి. శీతలీకరణ అవసరమైన మందులను సాధారణ ఉష్ణోగ్రతల్లో ఉంచితే వాటి ప్రభావం తగ్గే ప్రమాదం ఉంది. గడువు ముగిసిన మందులు, నకిలీ ఔషధాలు, నాసిరకం ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా అవసరం. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి విషయంలో ఔషధాల నాణ్యత అత్యంత కీలకం. అనుమానాస్పద మందుల నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించాలి. ఫలితాలను వేగంగా వెల్లడించి, అవసరమైతే సంబంధిత బ్యాచ్‌ల విక్రయాలను నిలిపివేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ వ్యవస్థ సమర్థంగా పనిచేయాలి.

అధికారుల నిర్లక్ష్యానికి బాధ్యత ఎవరిది

నిబంధనలు పాటించాల్సిన బాధ్యత దుకాణదారులకే పరిమితం కాదు. లైసెన్సులు మంజూరు చేసే అధికారులు, తనిఖీలు నిర్వహించే సిబ్బంది, ఔషధ నియంత్రణ విభాగం కూడా సమాన బాధ్యత వహించాలి. లైసెన్సు ఇచ్చే సమయంలోనే అర్హతలు, ఫార్మసిస్టుల వివరాలు, నిల్వ సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఫిర్యాదులు అందినప్పుడు నిర్దిష్ట గడువులో విచారణ జరపాలి. తనిఖీ నివేదికలను డిజిటల్ విధానంలో నమోదు చేసి, తీసుకున్న చర్యలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ప్రతి జిల్లాలో ప్రమాద తీవ్రతను బట్టి తనిఖీలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. పునరావృత ఉల్లంఘనలకు పాల్పడే దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలి. తనిఖీల్లో అధికారుల నిర్లక్ష్యం, అవినీతి లేదా అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారిపైనా చర్యలు తీసుకోవాలి. తగినంత మంది ఔషధ నియంత్రణ అధికారులు, ఆధునిక ప్రయోగశాలలు, రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. సిబ్బంది కొరతను సాకుగా చూపి ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు.

ప్రజల్లోనూ అవగాహన పెరగాలి!

ప్రభుత్వ పర్యవేక్షణతోపాటు ప్రజల అప్రమత్తత కూడా అవసరం. మందులు కొనుగోలు చేసేటప్పుడు గడువు తేదీ, తయారీ వివరాలు పరిశీలించాలి. తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. వైద్యుడి సూచన లేకుండా యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు వంటి మందులను వాడకూడదు. అనుమానాస్పద విక్రయాలు కనిపిస్తే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ వేదికలను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, స్థానిక సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

నిఘా నిరంతరం సాగితేనే.. ప్రజల ప్రాణాలకు భరోసా!

138 మెడికల్ షాపులపై చర్యలు తీసుకున్నామని చెప్పుకోవడం కంటే, మిగిలిన వేలాది దుకాణాల్లో నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నది పరిశీలించడం ముఖ్యం. ఒకరోజు దాడులు, మరుసటిరోజు ప్రకటనలు, ఆ తర్వాత మళ్లీ యథాతథ పరిస్థితి అనే ధోరణికి స్వస్తి పలకాలి. ఔషధ నియంత్రణ అనేది అప్పుడప్పుడు నిర్వహించే తనిఖీల కార్యక్రమం కాదు.. నిరంతరం కొనసాగాల్సిన ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత. ప్రజలు మందులు కొనుగోలు చేసేటప్పుడు భయపడాల్సిన పరిస్థితి రాకూడదు. వైద్యుడు రాసిన ఔషధం నాణ్యమైనదేనన్న నమ్మకం ప్రతి రోగికీ కలగాలి. వ్యాపారులకు నిబంధనలపై స్పష్టత, అధికారులకు బాధ్యత, ప్రభుత్వానికి పర్యవేక్షణలో చిత్తశుద్ధి ఉన్నప్పుడే ఈ లక్ష్యం నెరవేరుతుంది. మందుల దుకాణాల్లో అమ్మేది మాత్రలే కావచ్చు.. కానీ వాటితో ముడిపడింది మనుషుల జీవితాలు! లాభాల లెక్కల్లో ప్రాణాల విలువను తగ్గించకూడదు. ఔషధ నియంత్రణలో రాజీకి తావులేకుండా, నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించినప్పుడే ప్రజారోగ్యానికి నిజమైన రక్షణ లభిస్తుంది. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వానికి అసలైన పరీక్ష!

వనం రామకృష్ణ,
9440724576
మేధ్చల్ జిల్లా లోకల్ గైడ్ స్టాఫ్ రిపోర్టర్.

ఆర్ట్స్ కళాశాలలో తెలుగు పాఠ్యపుస్తకా ఆవిష్కరణ

కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్04(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన డిగ్రీ తెలుగు పాఠ్యపుస్తకాలు 'సాహితీ మంజీర', 'సాహితీ కిన్నెర' గ్రంథాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానం, సాహిత్య అభిరుచి, సృజనాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో మాతృభాష కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన తెలుగు విద్యను అందించడంతోపాటు, తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయడానికి ఇటువంటి పాఠ్యపుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. తెలుగు విభాగం అధ్యాపకులు సమిష్టిగా కృషిచేసి పాఠ్యపుస్తకాలను రూపొందించడం అభినందనీయమన్నారు.తెలుగు విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పుస్తకాలు డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశాలపై సమగ్ర అవగాహన కల్పించడంతోపాటు, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలుగు విభాగాధిపతి డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఆగపాటి రాజకుమార్, డాక్టర్ చంద్రమౌళి , డాక్టర్ కళ్యాబోయిన కుమారస్వామి, డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం, డాక్టర్ గూడెపు అనిత, ప్రవంతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవినీతి అంతం

-- డివైఎఫ్ఐ పంతం పోస్టర్ ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో "అవినీతి అంతం -- డివైఎఫ్ఐ పంతం" అనే నినాదం రూపొందించిన పోస్టర్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షులు తుమ్మల.వీరారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తుమ్మల.వీరారెడ్డి మాట్లాడుతూ యువత నేడు సమాజంలో నెలకొన్న అవినీతి, అక్రమాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా చైతన్యవంతమై పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సమాజ మార్పు కోసం నిరంతరం పోరాడుతున్న డివైఎఫ్ఐ ఆశయాలు, లక్ష్యాలను యువతలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.అవినీతి రహిత సమాజ నిర్మాణం, యువత హక్కుల సాధన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ తన పోరాటాలను మరింత ఉధృతం చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి గుండాల.నరేష్, పట్టణ కమిటీ అధ్యక్షుడు పాలది.కార్తీక్, మాజీ డివైఎఫ్ఐ నాయకులు దండంపల్లి. సత్తయ్య, కొండ.వెంకన్న, నలపరాజు. సైదులు, పల గద్దపాటి రఘువరన్,వేణు, గుణాలపూరి.బాలరాజు, జిల్లా. అంజయ్య , అశోక్, నాగయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్రల్లి రెడ్డి


హాలియా మండల కేంద్రంలో ఎమ్ ఎల్ సి ఓటర్ నమోదు కార్యక్రమం.



బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సూచన మేరకు,ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులు బాకీ నరసింహ ఆధ్వర్యంలో హాలియా మండల కేంద్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భాగ్య నరసింహ మాట్లాడుతూ ఓటు హక్కు మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తన ఓటు నమోదు చేసుకోవాలని తెలిపి అవగాహన కలిగించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీ అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని, వారు చేసే అసత్య ప్రచారాలు నమ్మవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ నరసింహ, కోమటిరెడ్డి నరసింహ రెడ్డి, చినేని జాని, చిత్రం ఉదయ్, మేదరి సైదులు, చింతపల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీకాంత్, ఎర్ర యాదగిరి, నల్లగొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కలవతమ్మ దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన మూల వెంకటేష్ గౌడ్

కలవతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన గౌడ్ నాయకులు



శేరిలింగంపల్లి, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కలవతమ్మ దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా మూల వెంకటేష్ గౌడ్‌తో పాటు పలువురు గౌడ్ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలవతమ్మ మృతి పట్ల వారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కలవతమ్మ మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూల వెంకటేష్ గౌడ్, రక్తపు జంగం గౌడ్, రక్తపు లక్ష్మణ్ గౌడ్, టి.రవి గౌడ్, జి.విట్టల్ గౌడ్, జి. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని కలవతమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దశదిన కర్మ కార్యక్రమానికి బంధువులు, సన్నిహితులు, స్థానికులు, తదితరులు హాజరయ్యారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి....వెల్లడి





వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ లు, ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, వరంగల్ నుండి కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (జంఖీఐ) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (ఎజ) ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జంఖీఐ జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఆయా కార్యక్రమాల అమలులో ఉన్న పెండింగ్ పనులు, బ్యాక్‌లాగ్‌లను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, కార్యక్రమాల అమలులో మరింత పురోగతి సాధించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, సంబంధిత కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు, పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు: డిప్యూటీ ఐవీఎనూ డాక్టర్ ఐ. ప్రకాష్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సజిదా, డాక్టర్ ఇఖ్తిదార్ అహ్మద్, డాక్టర్ మనసా, జిల్లా మలేరియా అధికారి రజని, ఎూ ప్రసన్న కుమార్, డిప్యూటీ ణజుమీ వెంకటేశ్వర్లు, ఎజూ సదానందం, ఎూ ప్రకాష్ రెడ్డి, ఎూ అమ్జద్ అలీ,జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల అవగాహన ర్యాలీ



లోకల్ గైడ్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం – పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో చైతన్యం నింపేందుకు విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మరియు ప్రిన్సిపాల్ వందన ప్రారంభించారు. కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వేగంగా వస్తున్న మార్పుల వల్ల ఎల్ నినో ప్రతికూల ప్రభావాలు పెరుగుతున్నాయి. దీనివల్ల వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడుతున్నాయి. ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చు అని పిలుపునిచ్చారు, ఎల్ నినో వలన నీటి ఎద్దడి, తీవ్రమైన ఎండలు సంభవించే ప్రమాదం ఉంది. నీటిని పొదుపుగా వాడటం, ఇంకుడు గుంతల ఏర్పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి చర్యలతో ఈ సవాళ్లను ఎదుర్కోవచ్చని విద్యార్థులకు, గ్రామీణులకు వివరించారు. చిన్నతనం నుంచే విద్యార్థులలో పర్యావరణ స్పృహ పెంచడమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

వికారాబాద్ జిల్లా లైబ్రరీ పార్కులో స్వచ్ఛంద సేవ.. వివేకానంద విగ్రహం వెనుక పేరుకుపోయిన చెత్త!





లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం (లైబ్రరీ), జిల్లా పరిషత్, ఎంపీడీవో కార్యాలయం మరియు వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కులో స్వచ్ఛంద సేవ పేరిట జరుగుతున్న హడావుడి కేవలం ఫొటోలు, సోషల్ మీడియా ప్రచారానికే పరిమితమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్కులోని స్వామి వివేకానంద విగ్రహం ముందు భాగాన్ని మాత్రమే ఊడ్చి శుభ్రం చేసినట్లు కొందరు నిర్వాహకులు ఫొటోలకు ఫోజులిస్తున్నారు. కానీ విగ్రహం వెనుక భాగంలో భారీగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మాత్రం అలాగే వదిలేస్తున్నారు. ముందు భాగం శుభ్రంగా కనిపిస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తూ, వెనుక ఉన్న వ్యర్థాలను పట్టించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. సమాజానికి మార్గదర్శిగా నిలిచిన స్వామి వివేకానందుని విగ్రహ ప్రాంగణంలోనే ఇలాంటి “పబ్లిసిటీ చేయడంపై స్థానికులు, పాఠకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం పబ్లిసిటీ కోసం చేసే ఇటువంటి కార్యక్రమాల వల్ల పారిశుధ్య సమస్య తీరకపోగా, పార్కు అందాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఆవేదన చెందుతున్నారు. విష సర్పాల భయంతో విద్యార్థులు!పార్కులో చెత్తాచెదారం, పొదలు పెరిగిపోవడంతో విషసర్పాలు సంచరించే ప్రమాదం ఏర్పడింది. లైబ్రరీకి వచ్చే విద్యార్థులు, పౌరులు పార్కులో కూర్చోవాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించాలి: కేవలం ఫొటోల కోసం కాకుండా నిజమైన సామాజిక బాధ్యతతో పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల వారు తక్షణమే స్పందించి, పార్కులోని చెత్తను పూర్తిగా తొలగించి, ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ నెల 13న జిల్లా స్థాయి మెగా క్విజ్ పోటీలు... ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి

ఖమ్మం, నవంబర్ - 4: లోకల్ గైడ్ : విద్యార్థులలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, జిల్లా విద్యాశాఖ సహకారంతో ఈ నెల 13న జిల్లా స్థాయి మెగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నషా ముక్త్ భారత్, తెలంగాణ రైజింగ్-2047 కార్యక్రమాలలో భాగంగా నవంబర్ 13, 2026 (శుక్రవారం) నాడు నాయుడుపేట సర్కిల్ సమీపంలోని టీసీవీ కల్యాణ మండపంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని డిప్యూటీ కమిషనర్ అన్నారు. విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం, చరిత్ర, సంస్కృతి, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు. ప్రతి విద్యాసంస్థ నుండి గరిష్ఠంగా రెండు జట్లు (ఒక్కో జట్టుకు ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు విద్యార్థులు) పాల్గొనవచ్చని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని స్పష్టం చేశారు. ఈ క్విజ్ పోటీలను తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో నిర్వహిస్తారని, నషా ముక్త్ భారత్, భారత చరిత్ర-సాంస్కృతిక వారసత్వం, తెలంగాణ చరిత్ర-సాంస్కృతిక వారసత్వం మరియు సమకాలీన (కరెంట్ అఫైర్స్) అంశాలపై ప్రశ్నలు ఉంటాయని వివరించారు. మొదట 20 ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో రాత పరీక్ష నిర్వహించి, టాప్ 12 జట్లను సెమీఫైనల్స్‌కు, ఆపై ప్రతిభ చూపిన 6 జట్లను గ్రాండ్ ఫైనల్స్‌కు ఎంపిక చేస్తామని తెలిపారు. ఫైనల్స్‌లో ఎలోసీడీ ప్రొజెక్టర్ ద్వారా ఆరు విభాగాల్లో దృశ్య, శ్రవణ (ఆడియో/వీడియో) మాధ్యమాల్లో క్విజ్ ఉంటుందని, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని చెప్పారు. పోటీల్లో పాల్గొనగోరు విద్యాసంస్థలు నవంబర్ 10వ తేదీలోగా గూగుల్ ఫామ్ / క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. పాల్గొనే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం ఖమ్మం-× టౌన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి. చిరంజీవి (8712648841), ఖమ్మం-×× టౌన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. రాజు (8712648842), లేదా కిషోర్ రెడ్డి (95339 98674) లను సంప్రదించాల్సిందిగా డిప్యూటీ కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

స్వామి వివేకానంద పార్కు అపరిశుభ్రత స్ఫూర్తిప్రదాత విగ్రహం వెనక చెత్తాచెదారం!

వికారాబాద్ జిల్లా (లోకల్ గైడ్ జిల్లా బ్యూరో ప్రతినిధి): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్కు పేరు వింటేనే యువతలో ఒక రకమైన ఆవేశం, నవచైతన్యం వెల్లివిరుస్తాయి. ఆయన భావాలు, స్ఫూర్తివంతమైన ఆలోచనలు నేటికీ ఎంతోమందికి మార్గదర్శకం. అలాంటి మహనీయుడి పేరు మీద వెలసిన “స్వామి వివేకానంద పార్కు” నేడు పాలకులు, స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. కీలక ప్రాంతంలో ఉన్నా పట్టించుకోని వైనం ఒకవైపు జిల్లా కేంద్ర గ్రంథాలయం, మరొకవైపు వ్యవసాయ శాఖ కార్యాలయం, మరోవైపు మండల ప్రజరా పరిషత్ మరియు జిల్లా పరిషత్ కార్యాలయాలు... ఇలా ఎల్లప్పుడూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నిత్యం పుస్తకాలు చదువుకునే విద్యార్థులు మరియు వందలాది మంది ప్రజలు సంచరించే అత్యంత కీలకమైన ప్రాంతంలో ఈ పార్కు ఉంది. కంటిముందే కనిపిస్తున్నా, అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ దీని పరిశుభ్రతపై దృష్టి సారించకపోవడం అత్యంత విచారకరం.

చెత్తాచెదారానికి నిలయంగా మారిన పార్కు

మహాత్ముల విగ్రహాల వద్ద ప్రశాంతమైన వాతావరణం, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన పరిసరాలు ఉండాలి. కానీ, ప్రస్తుత వివేకానంద పార్కు పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. పార్కు ప్రాంగణంలో ప్లాస్టిక్ కవర్లు, ఎండిపోయిన ఆకులు, కొట్టి పడేసిన మొక్కలతో నిండిపోయింది. అంతేకాకుండా ఎండిన ఆకుల కింద విషసర్పాలు సంచరిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఆహ్లాదాన్ని పంచాల్సిన ఈ పార్కు కాస్తా రోగాలకు నిలయంగా మారే ప్రమాదం విద్యార్థిని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆఫీసుల అధికారుల కంటిముందే ఈ దుస్థితి!

కేంద్ర గ్రంథాలయం ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు



తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి గ్రంథాలయానికి వస్తుంటారు. వారు కాసేపు ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుందామన్నా, పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల వచ్చే దుర్గంధంతో పార్కు వైపు చూడలేకపోతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు వ్యవసాయ, మండల మరియు జిల్లా పరిషత్ కార్యాలయాలకు నిత్యం అనేకమంది రైతులు, ప్రజలు వివిధ పనులపై అధికారులను కలవడానికి వస్తుంటారు. కీలకమైన ఈ మూడు ప్రభుత్వ ఆఫీసుల ముందే ఈ రకమైన అపరిశుభ్రత దర్శనమిస్తుంటే అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయం.

ఇప్పటికైనా స్పందించాలి

మహనీయుల విగ్రహాలను కేవలం జయంతి, వర్ధంతుల రోజుల్లో పూలమాలలు వేయడానికే పరిమితం చేయకూడదు వారు ప్రాతినిధ్యం వహించే ప్రాంగణాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత.

ముఖ్యంగా స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారులు, మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది తక్షణమే స్పందించి స్వామి వివేకానంద పార్కులో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి. పార్కును సుందరీకరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వీడి ఈ పార్కుకు పూర్వ వైభవం తీసుకువస్తారని ఆశిద్దాం!


రూ. 77 కోట్లతో పెద్దపల్లి పట్టణం అభివృద్ధి

రూ. 7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్
అభివృద్ధికి అందరూ సహకరించాలి
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణాల అభివృద్ధి
రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా నవంబర్ 04 (లోకల్ గైడ్) : పెద్దపల్లి పట్టణంలోని 5వ వార్డులో రూ. 3.85 కోట్లతో, 9వ వార్డులో 2.45 కోట్లతో, 10వ వార్డులో రూ.3.24 కోట్లతో మరియు 11వ వార్డుల్లో 2.93 కోట్ల యూ.ఐ.డి.ఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో రూ.62.23 కోట్ల యూ.డి.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని వాటితో పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని అన్నారు. పట్టణంలో గత సంవత్సరం టీ.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా రూ.35 కోట్లు మంజూరు చేసి పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. అలాగే డి.ఏం.ఎఫ్.టి నిధుల ద్వారా రూ.15 కోట్లు మంజూరు చేసుకుని శరవేగంగా పలు వార్డుల్లో అభివృద్ధి చేశామని పెద్దపల్లి పట్టణంలో రూ. 7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నామని నిధులు కూడా మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని రోడ్ల డ్రైనేజీల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించి అధికారులు ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సూచనలు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, డబల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు అనేక రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రజలందరూ గమనించాలి అని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు, అభివృద్ధి పనులు అవసరం ఉన్నా ప్రజా ప్రతినిధులను మరియు అధికారులను సంప్రదించాలని వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప ప్రథమ సంవత్సర వర్ధంతి వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప ప్రథమ సంవత్సర జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమాన్ని బుధవారం నల్లగొండ పట్టణంలోని బండారు గార్డెన్స్ లో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ , పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దుబ్బ రూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై లక్ష్యాన్ని సాధించాలి: కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 4 : గిరిజన యువత పట్టుదలతో చదివి పోలీసు ఉద్యోగాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ లో పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రిలిమినరీ పరీక్షల అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్‌తో కలిసి ఆయన ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి సరైన మార్గదర్శకత్వం, నిత్యం ప్రాక్టీస్ చేయడం ఎంతో కీలకమని తెలిపారు. అభ్యర్థులు తమ బలహీనతలను గుర్తించి, నిపుణుల సహాయంతో వాటిని అధిగమించాలని సూచించారు. డిసెంబర్ 20 నాటికి జరగబోయే పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున, అభ్యర్థులు పరీక్షా విధానం, ప్రశ్నపత్రం సరళి, సిలబస్, మార్కుల విభజనపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. సమయపాలన పాటిస్తూ రోజువారీ చదువును ఎలా కొనసాగించాలి, గత ప్రశ్నపత్రాలను ఎలా సాధన చేయాలి అనే అంశాలపై విలువైన సూచనలు చేశారు. అభ్యర్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించాలని, అందుబాటులో ఉన్న శిక్షణా వనరులను సద్వినియోగం చేసుకొని గిరిజన యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు కలెక్టర్, ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ చేతుల మీదుగా నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఆ తర్వాత వైటీసీలోని కంప్యూటర్ ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించి, విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగభూషణం, వైటీసీ సిబ్బంది, ఫ్యాకల్టీ కార్తీక్, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వై. తిరుపతిరావుకు టీఎన్జీవోల సంఘం శుభాకాంక్షలు

కరీంనగర్ జిల్లా



కరీంనగర్ నవంబర్ 4 లోకల్ గైడ్ ప్రతినిధి : ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ వై. తిరుపతిరావుకు జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించిన సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగం లక్ష్మణరావు ఆధ్వర్యంలో నాయకులు శ్రీ వై. తిరుపతిరావు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, టీఎన్జీవోల డైరీని బహూకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, పరస్పర సమన్వయం తదితర అంశాలపై వారితో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘ నాయకులు సర్దార్ హర్మిన్దర్ సింగ్ రాగి శ్రీనివాస్, రాజేష్ భరద్వాజ్ లవకుమార్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, శంకర్, తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వై. తిరుపతిరావు టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా శాఖ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.3.5 లక్షల పరికరాల వితరణ

ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందన




కరీంనగర్ నవంబర్ 4 లోకల్ గైడ్ ప్రతినిధి : తమ తల్లిదండ్రులు సత్తమ్మ అంజయ్యల జ్ఞాపకార్థం 3.5 లక్షల విలువైన ఉపకరణాలకు అందజేసేందుకు ముందుకు వచ్చిన కరీంనగర్ ఆర్ కె ఆగ్రోస్ అధినేత మియాపురం నాగరాజు, రామకృష్ణలను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు. తల్లిదండ్రుల పేరిట సమాజానికి ఉపయోగపడే సేవాకార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఆయన అన్నారు. బుధవారం నాడు నాగరాజు సోదరులు మంత్రి నివాసంలో ఆయనను కలిసి తమ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కరీంనగర్ జిల్లా కొండయ్య పల్లి గ్రామపంచాయతీకి రూ.1.5 లక్షల విలువైన పారిశుద్ధ్య పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం ముత్తారం కస్తూర్బా బాలికల వసతి గృహానికి రూ.2 లక్షల విలువైన ఆటోమేటిక్ చపాతీల తయారీ యంత్రాన్ని బహుకరించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ యంత్రం ద్వారా గంటకు 5 వందల చపాతీలను తయారు చేయవచ్చు. కార్యక్రమంలో తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టేట్ అసిస్టెంట్ డైరెక్టర్ బర్ల రాజు, అడవి శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతిలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 4 : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం నార్నూర్ మండలం గంగాపూర్(జి) గ్రామంలో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం, మౌలిక వసతులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలోని బోర్ వద్ద ఇంకుడు గుంత నిర్మించాలని ఆదేశించారు. అంతకుముందు గ్రామస్థులు పాఠశాల ఆవరణలో ప్రహరీగోడ నిర్మించాలని, నూతన అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ రాజలింగు, ఎంపిడిఓ పుల్లయ్య, ఉపాధ్యాయురాలు శోభా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దివీస్ సహకారంతో 14వ వార్డులో బోరు వేయించిన కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 4 (లోకల్ గైడ్) : ఎల్ నినో ప్రభావంతో ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురవడం వలన భూగర్భ జలాలు అడుగంటడం తో రానున్న ఐదు, ఆరు నెలల కాలం లో ప్రజలు తాగునీటి సమస్య ను ఎదుర్కునే అవకాశాన్ని ముందుగానే గమనించి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ జ్యోతి రమేష్ లు దివీస్ పరిశ్రమ వారి సహకారంతో బుధవారం బోరును వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కి సహకరిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ దివిస్ పరిశ్రమ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో 14వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ సందగల్ల సతీష్, వర్గాల రవి గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, వరగంటి భాను గౌడ్, ఎస్ కె మున్నా, రాజాపేట యాదగిరి చారి, ఉడుగు కృష్ణ, ఎస్ కె జహీర్, మలిగే శ్రీను, వర్కాల లత, భాను, వెన్నెల ,పద్మ ,మంజుల, రమాదేవి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో వంటి సంక్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూడవలసిన బాధ్యత అందరి పైన ఉంది.

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఎల్ నినో వంటి సంక్లిష్ట పరిస్థితులలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు . బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఎల్ నినో పై శ్రీనివాస గార్డెన్లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎల్ నినో వల్ల తాగునీరు,వ్యవసాయం, విద్యుత్తు, పశుసంపద, భూగర్భ జలాలు, ఆహారం,కూలీలకు ఉపాధి వంటి విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ,అధికారులందరూ వారి శాఖలపై పూర్తి పట్టు కలిగి ఉండి ప్రజలకు మేలు చేసేలా చూడాలన్నారు.డిమాండ్ ఉన్న పంటలు పండించడం ద్వారా రైతులకు ఆదాయం వచ్చే పంటలు వేసుకునేలా చూడాలని, విద్యుత్తు,నీటిని పొదుపుగా వాడుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.మరసు తుఫాను నేపథ్యంలో ప్రస్తుతం కళ్ళాలలో ఉన్న



ధాన్యం తడిచిపోకుండా వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. వచ్చే సీజన్లలో రైతులు సన్నధాన్యాన్ని పండించే లా చైతన్యం చేయాలని, అలాగే రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసి సన్న ధాన్యం సరఫరా చేసే విధంగా ప్రోత్సహించాలని, రైస్ మిల్లర్ల సమస్యను తాను కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. విబిజి రామ్ జి కింద గ్రామాలలో రహదారులు, మట్టి రోడ్ల పనులు, రహదారులకు ఇరువైపులా కంపచెట్లను తొలగించే కార్యక్రమాలను చేపట్టాలని, తాగునీటి విషయంలో గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించాలని, పసుగ్రాస కొరత లేకుండా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని, ప్రస్తుతం



ఉన్న పశుగ్రాసాన్ని జాగ్రత్తగా వాడడంతో పాటు, భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా చూడాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోనే ఉండి నీటి వృధాను అరికట్టడమే కాకుండా, నీరు పొదుపుగా వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినోపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా ప్రతినిధులందరితో సమీక్షించడం జరిగిందని, ఎల్ నినో వల్ల బోర్లు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయని, డిసెంబర్, జనవరి నుండి సమస్య ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, రైతులు యాసంగిలో వరి వేసుకోవద్దని, వివిజి రాంజీ కింద రైతులు, రైతుకూలీలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని, భూగర్భ జలాలను కాపాడుకోవాలని, ఎల్ నినోను ప్రజలు సీరియస్ గా తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని, ముఖ్యంగా తాగునీరు, పశుగ్రాసం, విద్యుత్తు, తదితర సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నదని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే తాగునీరు, విద్యుత్తు, ఇతర సమస్యలన్నిటికి పరిష్కారం దొరుకుతుందని, ఎక్కడ నీటిని, విద్యుత్తును, భూగర్భ జలాలను వృధా చేయవద్దని కోరారు. గత ప్రభుత్వం సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఇలాంటి కరువు పరిస్థితులు వచ్చేవి కాదని అన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల మేజర్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతున్నదని , వీటి ద్వారా చెరువులు నింపుకుంటామన్నారు.1951 నుండి 2026 వరకు దేశంలో 16 సార్లు కరువు పరిస్థితులు వస్తే, పదిసార్లు తెలంగాణ ప్రభావితమైందని, ప్రస్తుత పరిస్థితులు ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పశుగ్రాసం అందించేందుకు, భూగర్భ జలాలు తగ్గితే అవసరమైతే అద్దెబోర్లతో ప్రజలకు నీరు ఇచ్చే లా, అలాగే కూలీలకు, వ్యవసాయ కూలీలకు, విపిజి రాంజీ కింద పనులు



కల్పించేలా ప్రత్యేకించి గ్రామీణ మట్టి రోడ్లు ,పొలాలకు వెళ్లే రహదారులను వేసుకునేలా ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చేస్తున్నదని ,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్ నినో పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా ఏర్పడ్డ పరిస్థితులను ప్రజలకు తెలియజేస్తూనే నీటిని పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని, ముందుగా గ్రామాలలో నీటి వనరుల విశ్లేషణ చేయాలని, నీరు వృధా కాకుండా చూడాలని, కురిసిన ప్రతి వర్షం బొట్టు భూమిలోకి ఇంకెలా విబిజి రాంజీ కింద ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, వాన నీటి సంరక్షణ కట్టడాలు చేపట్టాలని, రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని,పశు గ్రాసం పెంపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అందరూ కలిసికట్టుగా ఎల్ నినో ను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు.ఎల్ నినో పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 18004251442 తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కలెక్టర్ వెల్లడించారు .స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, భూగర్భ జల, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఎల్ నినో పరిస్థితిలలో వారి శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,ఇతర జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జలసిరి బతుకమ్మపై రూపొందించిన వీడియో సిడిని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఎల్ నినో పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటల ద్వారా అవగాహన సదస్సుకు హాజరైన వారికి అవగాహన కల్పించారు.

వ్యవసాయానికి రోజుకు 12 గంటల విద్యుత్ సరఫరా

కాలేశ్వరం నీటి పంపిణీ పై లెక్కలు చెప్పండి
ఎలినో కరువు పై దుష్ప్రచారం తగదు
ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపెల్లి జిల్లా నవంబర్ 04 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్,మండలంలోని సుద్దాల,అల్లిపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన అనంతరం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలను, భూసార పరీక్ష రిపోర్టు పత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటీ పోవడంతో నీటి లభ్యతకు ఇబ్బంది సహజమని, అయితే కరెంటు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నుండి గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నీటిని సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకే నీటిని మళ్ళించారని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు మాటలు అన్ని నీటి మూటలని చెప్పారు. ఎక్కడికి వెళితే అక్కడ మాట్లాడుతూ ఈ



ప్రాంతాన్ని కాలేశ్వరం నీరు తొలుత ముద్దాడుతాయని చెప్పి ప్రజలను వంచించినారని చెప్పారు. ఇంత నీచమైన మాటలతో రైతులను మోసం చేశాడని హరీష్ రావు పై మండిపడ్డారు. దమ్ముంటే కాలేశ్వరం ద్వారా ఎక్కడికి నీటి సరఫరా చేశారో లెక్కలు చెప్పాలని విజయ రమణారావు డిమాండ్ చేశారు. ఎలినో ప్రభావంతో కరువు ఏర్పడే పరిస్థితి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే కరువు ఏర్పడిందని బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన రైతులను, ప్రజలను కోరారు. ప్రపంచమంతా ఏలినో ప్రభావం ఉండగా, అక్కడ కూడా కాంగ్రెస్ వల్లే కరువు ఏర్పడుతుందా మరి అని ఆయన



ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కరోనా వచ్చిందని, అది బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే వచ్చిందా మరి అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్,పలు గ్రామాలసర్పంచులు,ఉపసర్పంచ్లు వ్యవసాయ శాఖ ఏవో, శాస్త్రజ్ఞులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ధన నాయక్ దామోదర్ రావు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలే లక్ష్యం

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ, మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు కృషి
బెంగళూరు నైపుణ్య సదస్సులో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించిన టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 4: తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ముఖ్య నిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బెంగళూరులో నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న బెంగళూరు నైపుణ్య సదస్సు--2026లో ఆయన తెలంగాణకు ప్రాతినిధ్యం వహించారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నితిన్ కుమార్ రెడ్డితో కలిసి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై సదస్సులో చర్చించారు. భవిష్యత్ నైపుణ్యాలే యువతకు బలమైన పునాది ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత విద్యార్హతలతో పాటు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు, పరిశ్రమల



ఆధునిక సాంకేతికత, లోతైన సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణహిత ఉద్యోగ రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. సంస్థలకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా యువతకు శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఉపాధి ఆధారిత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలకు ప్రాధాన్యంబెంగళూరు నైపుణ్య సదస్సు వంటి వేదికలు వివిధ రాష్ట్రాలు, ప్రముఖ సంస్థలు, అంతర్జాతీయ




నైపుణ్యాభివృద్ధి భాగస్వాములతో అనుసంధానం కావడానికి దోహదపడతాయని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఇలాంటి సదస్సుల ద్వారా ఆధునిక శిక్షణ విధానాలు, కొత్త ఆలోచనలు తెలుసుకొని తెలంగాణలో అమలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు కూడా నాణ్యమైన నైపుణ్య శిక్షణ, మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకుంవడమే తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారం, పరిశ్రమల భాగస్వామ్యం, విద్యాసంస్థల సమన్వయంతో తెలంగాణ యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు టాస్క్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సదస్సులో టాస్క్ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టభద్రుల నమోదుకు వేగం పెంచిన బిఆర్ఎస్ నాయకులు.

కొండుర్గ్ తహసిల్దార్ కార్యాలయంలో ఓటరు పత్రాలు అందించిన నాయకులు
ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటిది బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి.
మాజీ జడ్పీటీసీ తనయుడు ఎదిరే రామకృష్ణ..

లోకల్ గైడ్ న్యూస్ 04 కొందుర్గ్ : కొందుర్గు మండలము లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చురుకుగా పట్టభద్రుల ఓటరు నమోదును చేపట్టారు మండలము లోని అన్ని గ్రామాల లో బిఆర్ఎస్ పార్టీ పరంగా ఓటర్ల నమోదు కోసం పార్టీ ఇన్చార్జిల సహకారంతో దాదాపుగా గత 15 రోజుల నుండి ముమ్మరంగా నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ రోజు స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులైన





హరీష్, నరేష్,బాబయ్య శేఖర్ లకు ఆన్లైన్లో లో పూర్తి చేసిన ఓటరు పత్రాలను అందజేశారు,కొందుర్గు, విశ్వనాధ్యార్, , లాలాపేట, శ్రీరంగాపూర్,గ్రామాలకు చెందిన బద్రుల నమోదు100 కు పైగా పత్రాలను ఇవ్వడం జరిగిందని, అన్ని గ్రామాల లో పార్టీ కార్యకర్తలము క్షేత్రస్థాయిలో ఇంటింటికితిరిగి కొత్త ఓటర్లను నమోదు చేస్తున్నామని,గ్రామాల్లో పట్ట బద్రులైన యువతి యువకులు వారు చదువుకున్న పత్రాలను మా పార్టీ శ్రేణులకు ఉత్సాహంగా ఇస్తున్నారని,అభ్యర్థి ఎవరైనా తప్పకుండా

రానున్న పట్టభద్రుల యం ఎల్ సి ఎన్నికల్లో కచ్చితంగా కొందుర్గు మండలము నుండి మెజారిటీ ఓట్లను వేయించి సత్తా చాటుతాము అని మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మీడియాకు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి,మండల మాజి జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,సోషల్ మీడియా అధ్యక్షులు గుడిసె సచిన్,గంట్ల రాజు,శ్రీరంగా పూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లందారి యాదయ్య, ఉత్తరాస్పల్లి వెంకటరెడ్డి,టేకులపల్లి కృష్ణ,కృష్ణయ్య,పసులశేఖర్, గుర్ల గణేష్,ముట్పూర్ గ్రామపార్టీ అధ్యక్షులు వేణు గోపాల్ యాదవ్, తదితరులు ఉన్నారు..

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

మాదారం కాంగ్రెస్ నేత అజ్మీరా నరేష్ చొరవతో కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గం

తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

అధికారులతో మాట్లాడి చర్యలకు ఆదేశం



కారేపల్లి, నవంబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్): మాదారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్ చొరవతో భూ నిర్వాసితులు, పంప్ ఆపరేటర్లు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్లాయి. సమస్యల పరిష్కారం కోసం మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పంప్ ఆపరేటర్ల సొసైటీ సభ్యులు గుర్రం నరసింహారావు, తన్నీరు మధుసూదన్, రవి నాయక్ తదితరులతో కలిసి అజ్మీరా నరేష్ కుమార్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, చిన్నచిన్న సొసైటీలు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్మికులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరేష్ కుమార్‌ను చూడగానే మంత్రి పొంగులేటి ఆప్యాయంగా పలకరించి ఆయన కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యలపై వివరాలు తెలుసుకున్న మంత్రి తక్షణమే స్పందించి సంబంధిత ఆర్డీవోతో చర్చించారు. జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపిన మాదారం కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్ కృషిపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రవళిక కుటుంబానికి భరోసా ఏదీ?

కోటి పరిహారం, ఉద్యోగం కల్పించాలి!

కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.. ప్రభుత్వం వెంటనే స్పందించాలి:

సీపీఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు




కారేపల్లి, నవంబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్): విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రవళిక కుటుంబాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెల 25న మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న పల్లె వెలుగు బస్సులో విధులు నిర్వహిస్తున్న ప్రవళికకు ప్రయాణికురాలితో టికెట్ చిల్లర విషయంలో వివాదం తలెత్తిందని, ఈ క్రమంలో ఆమెను బస్సు నుంచి కిందకు తోసివేయడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న మహిళా ఉద్యోగిని కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయిందన్నారు. ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం సేవలందించే ఆర్టీసీ ఉద్యోగులకు విధి నిర్వహణలో భద్రత కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ యాజమాన్యంపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఆర్టీసీ సిబ్బంది రక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రవళిక కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల సీపీఎం కార్యదర్శి కె. నరేంద్రకుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికలపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

అల్మాస్గూడ ఘటనపై పవర్ ఆఫ్ ట్రినిటీ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు అశ్విన్ పాల్ ఖండన







చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : హైదరాబాద్‌లోని అల్మాస్గూడలో వీధి సువార్త ప్రచారం కోసం వెళ్లిన ఇద్దరు టీనేజ్ బాలికలపై దాడి జరిగిన ఘటనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం సత్యనారాయణపురానికి చెందిన పవర్ ఆఫ్ ట్రినిటీ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు సిహెచ్ అశ్విన్ పాల్ (మున్నా) తీవ్రంగా ఖండించారు. బాలికలపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. బలవంతపు మతమార్పిడులకు పచ్చారంటూ ఏడుగురు గుర్తుతెలియని వ్యక్తులు బాలికలను నిలదీయగా, వారిలో ఒకరు దుర్భాషలాడుతూ ఇద్దరు బాలికలపై భౌతిక దాడికి పాల్పడినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. సుమారు రెండు నెలల తర్వాత ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వెలుగులోకి రావడంతో క్రైస్తవ సమాజానికి చెందిన పలువురు స్పందించి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పలువురు జర్నలిస్టులు కూడా స్పందించారని పేర్కొన్నారు. వీడియో ఆధారంగా దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి, ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అశ్విన్ పాల్ పోలీసులను కోరారు. మతప్రచారం చేస్తున్న వారిపై దాడులకు పాల్పడటం, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు దిగడం ప్రజాస్వామ్య సమాజంలో ఆమోదయోగ్యం కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని, బాధిత బాలికలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మరణించిన ఆర్టీసీ కండక్టర్ కి నివాళి అర్పించిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



కరీంనగర్ నవంబర్ 4 లోకల్ గైడ్ ప్రతినిధి : ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ కార్యవర్గ సమావేశం స్థానిక బద్ధం ఎల్లారెడ్డి భవన్ ఏఐటియుసి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ గౌరవాధ్యక్షులు కంది అశోక్ రెడ్డి, చైర్మన్ టేకుమల సమ్మయ్య, రీజినల్ కార్యదర్శి కొమురయ్య మాట్లాడుతూ బస్సులో నుండి తోయడంతో విధి నిర్వహణలో మరణించిన ఆర్టీసీ కార్మికురాలు ప్రవళిక కుటుంబానికి ఎంప్లాయిస్ యూనియన్ తీవ్ర సంతాపాన్ని సానుభూతి వ్యక్తం చేస్తుందని వారు తెలిపారు. ఆర్టీసీ కార్మికురాలు ప్రవళికకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఆర్టీసీ యాజమాన్యం చెల్లించాలని వారు కోరారు. రీజినల్ లో అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కా రం కోసం పోరాటం చేయాలని దీనికి అధికారులందరూ సహకరించాలని అలాగే రీజినల్ లో డ్రైవర్లకు, కండక్టర్లకు ఇతర సిబ్బందికి సెలవుల మంజూరులో కానీ సిక్ లీవ్ లలోతొ పాటు మరే ఇతర సమస్యలైన యూనియన్ కు సహకరించాలని వారు కోరారు. కరీంనగర్ రీజినల్ నూతన కమిటీని 31 మందితో ఎన్నుకోవడం జరిగింది. 15 మందిని ఆఫీస్ బేరర్స్ గా 16 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కంది అశోక్ రెడ్డి,చైర్మన్ గా టేకుమల సమ్మయ్య, అధ్యక్షులుగా గణపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ .ఎం శివకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఏవై.రెడ్డి, వి.దేవయ్య, టీవీ,ప్రసాద్,ఐలయ్య,ప్రధాన కార్యదర్శిగా కే కొమురయ్య, యాదవ్,కార్యదర్శులుగా పి రజిత, సిహెచ్ శ్రీనివాస్, జె. రవి,వి. మహేందర్, జె జ్యోతి ఏ. శ్రీనివాస్,కోశాధికారిగా కే బుచ్చయ్య లతోపాటు 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కరీంనగర్ టు డిపో నుండి ఐఎన్టీయూసీ కి చెందిన జె.శ్రీనివాస్, సిహెచ్. శ్రీనివాసులు ఎంప్లాయిస్ యూనియన్ లో చేరడం జరిగింది.ం

మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఉచిత మెగా వైద్య శిబిరం

సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లయన్స్ క్లబ్, యశోద ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 4 : ఆమనగల్లు మున్సిపాలిటీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, హైదరాబాద్ మలక్‌పేట యశోద ఆసుపత్రి సంయుక్త, మున్సిపల్ చైర్మన్ పత్తియాల, కమీషనర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య నిపుణులు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా అందజేసి, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు చేశారు.

మున్సిపల్ సిబ్బంది సేవలు అభినందనీయం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు నిరంతరం సేవలందించే మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు సహకరించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్య సేవలందించిన యశోద ఆసుపత్రి యాజమాన్యం, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు జి. చెన్న కిషన్ రెడ్డి, జి. మహేందర్ కుమార్ రెడ్డి, రీజియన్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, జోన్ చైర్మన్ బి. రామ్ రెడ్డి, జీఎస్టీ కోఆర్డినేటర్ శరత్ చంద్రబాబు, క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంప శ్రీను, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు చిరునామా

దివంగత లయన్ రూప్ కరణ్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 4: దివంగత లయన్, మాజీ గవర్నర్ పి. రూప్ కరణ్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయన 82వ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, ఆమనగల్లు మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మధుమేహం, గుండె సంబంధిత, కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు శిబిరం అధ్యక్షుడు పాపిశెట్టి రాము తెలిపారు. నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కమిషనర్ రాఘవేందర్ రెడ్డిలను శాలువాలతో సన్మానించారు.



విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

దివంగత లయన్ రూప్ కరణ్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కంటి వైద్యుడు లయన్ ఎం. చంద్రశేఖర్ సమకూర్చిన అద్దాలను లయన్స్ క్లబ్ విజన్ కోఆర్డినేటర్, మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి, రీజియన్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, జోన్ చైర్మన్ బి. రామ్ రెడ్డిలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ కంటి పరిశుభ్రత పాటించాలని సూచించారు. నేత్రదానంపై అవగాహన కల్పించడంతో పాటు లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


450 మందికి అన్నదానం


దివంగత లయన్ రూప్ కరణ్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణ బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్ కోఆర్డినేటర్ వీరబొమ్మ భిక్షపతి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మాజీ గవర్నర్లు జి. మహేందర్ కుమార్ రెడ్డి, జి. చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 450 మందికి అన్నదానం చేశారు.ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు, వివిధ స్థాయిల ప్రతినిధులు, క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంప శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథతో నల్గొండ జిల్లా, నాంపల్లి మండలం, రామదాస్ తండాలో ఫ్లోరోసిస్ సమస్యకు పూర్తిగా చెక్.

ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించడం అభినందనీయం–

జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేశ్ భట్టాచార్య





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించడం వల్ల రామదాస్ తండా వంటి మారుమూల తండాలలో ఫ్లోరోసిస్ సమస్య పూర్తిగా తొలగిపోవడం పట్ల జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనీవేష్ భట్టాచార్య సంతోషం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ చాలా మంచి కార్యక్రమమని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా, నాంపల్లి మండలం ,రామదాస్ తండా గ్రామాన్ని సందర్శించి, ఇంటింటికీ తిరుగుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ముందుగా మెగావత్ అంతిరాం ఇంటికి వెళ్లి నల్లా ద్వారా ఎన్ని రోజులకు ఒకసారి నీరు వస్తుందని ? నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటారని? అడిగి తెలుసుకున్నారు. రోజుకు రెండు సార్లు నీరు సరఫరా అవుతున్నదని, నీటిని నిల్వ చేసుకుని అవసరాలకు వినియోగించుకుంటున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.నల్లాలకు లీకేజీలు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.మిషన్ భగీరథ పథకం రాకముందు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారని? ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గతంలో బోరు నీటిపైనే ఆధారపడేవారమని, ఫ్లోరైడ్ నీటి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నామని గ్రామస్థులు వివరించారు. మిషన్ భగీరథ ద్వారా రక్షిత తాగునీరు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫ్లోరోసిస్ సమస్య తగ్గిపోయిందని గ్రామ సర్పంచ్ మేఘావత్ చిట్టి శ్రీనివాస్ ఎన్ హెచ్ ఆర్ సి స్పెషల్ మానిటర్ కు తెలిపారు. గ్రామంలో మరికొంతమంది ప్రజలతో మాట్లాడిన ఆయన, ప్రస్తుతం తాగునీటి వల్ల ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని అడిగారు. ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి నీరు వస్తుందని, అవసరమైన నీటిని ట్యాంకుల్లో నిల్వ చేసుకుని వినియోగించుకుంటున్నామని గ్రామస్థులు తెలిపారు.గ్రామంలో ఫ్లోరోసిస్ కేసులు ఏమైనా ఉన్నాయా? అని ఆశా కార్యకర్తను అడగగా, ప్రస్తుతం ఎలాంటి కేసులు లేవని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఫ్లోరోసిస్ కేసులు నమోదు కాలేదని మండల అధికారులు వివరించారు. సాధారణంగా సీజనల్ వ్యాధులు మినహా ఇతర ఆరోగ్య సమస్యలు లేవని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించినట్లు గ్రామ కార్యదర్శి వివరించారు. గ్రామంలో మొత్తం 250 గృహాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో వినియోగిస్తున్న తాగునీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా ఫ్లోరోసిస్ వంటి సమస్యలను నివారించవచ్చని, మిషన్ భగీరథ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు, చండూరు ఆర్డీవో శ్రీదేవి, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ లక్ష్మీనారాయణ,డి ఈ అజయ్ కుమార్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్, ప్రయోగశాల ఇంచార్జ్ పి. వీరారెడ్డి, అధికారులు,గ్రామ ప్రజలు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి కలెక్టర్: అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి బొల్లెపల్లి నవంబర్ 4 (లోకల్ గైడ్) : భువనగిరి మండల పరిధిలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం తనిఖీ చేశారు. ఆసుపత్రి లో వైద్య సేవలు సౌకర్యాలను పరిశీలించారు గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని గర్భిణీలు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరపాలి



కరీంనగర్ నవంబర్ 4 లోకల్ గైడ్ ప్రతినిధి : అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమ స్యలను పరిష్కరించుకునేందుకు అందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ పెన్షనర్స్ ట్రస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మోసం అంజయ్య పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెన్షనర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెన్షనర్లంతా ఐక్యంగా ఉండి, తమ హక్కుల కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆయన సభ్యులకు సూచించారు. సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయం ప్రకారం, డిసెంబర్ 20న జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించారు. పెన్షనర్ల హక్కుల సాధన కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, వాటిని సాధించుకునే దిశగా ముందుకు సాగాలని కూడా సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు, పి . కేశవా రెడ్డి ,టి . ఈశ్వర్ ,వినయ్ కుమార్ ,గంగారాం ,రామరాజు ,పి హరిరెడ్డి ,హరి,అశోక్ కుమార్ ,సురేష్ ,విశ్వముకాచారి ,పై.హనుమంత రెడ్డి పి ,తుక్కారావు ,కూరపాటి వెంకట రమణ ,బీరయ్య ,సుజాత ,తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్షి

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు,అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు,భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,వంట శాల,భోజన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.మండలంలోని మల్లిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి,పనుల పురోగతిని సమీక్షించారు.ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు,విద్యా ప్రమాణాలు,బోధనా తీరును పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న విఓ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించేలా నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు.అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం,పూర్తయిన భోజనశాలను పరిశీలించి,విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని,వంటశాల నిర్వహణ,ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతు వేదికలో ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న వివిజి రామ్ జి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి అందిస్తున్న అవగాహన,శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భీమిని మండల తహసిల్దార్ బికర్ణదాస్,కన్నెపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్,సంబంధిత అధికారులు అధికారులు పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్-04: లోకల్ గైడ్ : ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిప్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

మురసు తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన వరి పాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, నవంబర్ 04: లోకల్ గైడ్ : మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట పొలాలు నీట మునిగాయి. దీంతో పంటలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పరిస్థితిని తెలుసుకునేందుకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు క్షేత్రస్థాయిలో పర్యటించి, నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని, పంటలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా ఎదురైన ఇబ్బందులు, పంట నష్టానికి సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయి ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, రైతులకు అండగా నిలవడం, పంట నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, నష్టాన్ని అంచనా వేసేలా చర్యలు చేపట్టడం వంటి అంశాలపై దృష్టి సారించారు.రైతులకు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు భరోసా కల్పించారు...ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు,నీటిపారుదల శాఖ అధికారులు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

రైతుల కష్టాలు తీర్చేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలి

బెజ్జంకి ఏఎంసీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

కరీంనగర్ నవంబర్ 4 లోకల్ గైడ్ ప్రతినిధి : రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌గా మాతంగి శిరీష అనిల్, వైస్ చైర్మన్‌గా పర్న సంతోష్ కుమార్‌తో పాటు డైరెక్టర్లు జిల్లా రాజేశ్వరి, దేశరాజు అనిల్, నందికొండ తిరుపతిరెడ్డి, మైసంపల్లి తిరుపతి, ఇస్కిల్ల ఐలయ్య, జీల లింగం, రెడ్డి రామకృష్ణారెడ్డి, మహమ్మద్ సాదిక్, కుంట హరికృష్ణ, ఎలకంటి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి కృష్ణారావు, గుండా వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ వీరితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రైతుల పట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ, వారు కష్టాల్లో ఉన్నప్పుడు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోనే అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న బెజ్జంకి వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు పాలకవర్గ సభ్యులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

కష్టపడిన కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తప్పక గుర్తింపు


పదవికి తగిన బాధ్యతతో కష్టపడి పనిచేస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. 2014 నుంచి నేటి వరకు తన వెన్నంటి ఉండి గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తాను ఎప్పటికీ కృతజ్ఞుడిగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, ప్రజలను పార్టీ వైపు నడిపించడానికి కార్యకర్తల కృషి



ఎంతో ఉందని కొనియాడారు. గడపగడప కాంగ్రెస్ కార్యక్రమంలో మాతంగి అనిల్‌తో పాటు ఎంతోమంది కార్యకర్తలు తనతో కలిసి పనిచేశారని గుర్తుచేశారు. పార్టీ పరిస్థితులు క్లిష్టంగా ఉన్న సమయంలోనూ అనిల్ ఎంతో ధైర్యంగా తన వెన్నంటి నిలిచారని ప్రశంసించారు. పార్టీ కోసం ఆయన చేసిన కృషికి గుర్తింపుగానే ఆయన సతీమణి మాతంగి శిరీషకు ఏఎంసీ చైర్‌పర్సన్ పదవి దక్కిందని వివరించారు. కష్టపడిన కార్యకర్తలకు పదవులు కల్పించడం కాంగ్రెస్ పార్టీలో ఆనవాయితీగా వస్తోందన్నారు. పదవులను ఆశించడంలో తప్పులేదని, అవకాశం రాని వారు నిరాశ చెందకుండా పార్టీ కోసం పనిచేస్తూ ముందుకు సాగాలని సూచించారు. నేడు కాకపోయినా ఏదో ఒక రోజు కష్టానికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని భరోసా ఇచ్చారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు అందించిన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే స్ఫూర్తితో రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు ఉచిత విద్యుత్, రుణాలు, ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని చెప్పారు. గత పాలకులు పదేళ్ల పాలనలో పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.



ఎమ్మెల్యేకు ఘన స్వాగతం.. భారీ ర్యాలీ

ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు బెజ్జంకి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కేడీసీసీ బ్యాంకు చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు, నూతన పాలకవర్గ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ జనసమూహం మధ్య మార్కెట్ యార్డు వరకు ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎడ్లబండి చౌరస్తాలో గోమాత విగ్రహాలకు పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు ఒగ్గు దామోదర్ (బెజ్జంకి), ఊట్మూరి వెంకటరమణ రెడ్డి (ఇల్లంతకుంట), మోరపెల్లి రమణారెడ్డి (నుస్తులాపూర్), ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి (ఊటూరు), మానకొండూరు ఏఎంసీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాసరెడ్డి, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పనుల వెంకటి, జువ్వాడి మన్మోహన్ రావు, కొమ్మెర రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, గూడెల్లి శ్రీకాంత్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, శానగొండ శ్రావణ్, జెల్ల ప్రభాకర్, చింతల శ్రీధర్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, కట్కం తిరుపతి, బండి మల్లేశం, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎం కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల గడువు నవంబర్ 10 వరకు పొడిగింపు .....


ప్రిన్సిపాల్ అనురాధ దేవి

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 17 ఏళ్లు నిండిన మహిళా అభ్యర్థులు అర్హులు

నవంబర్ 16 నుంచి తరగతులు ప్రారంభం

ఖమ్మం, నవంబర్- 4: లోకల్ గైడ్ : ఖమ్మం ప్రభుత్వ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) ట్రైనింగ్ స్కూల్ లో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం ఏఎన్ఎం శిక్షణ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు నవంబర్ 10 వరకు పొడిగించినట్లు, అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్ పి. అనురాధ దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఏ గ్రూపు మహిళ అభ్యర్థులైనా, 17 సంవత్సరాలు నిండిన వారు ఈ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ రుసుము రూ. 200 ను ఏదైనా జాతీయ బ్యాంకు ద్వారా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిమాండ్ డ్రాఫ్ట్‌ను హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా పేరుతో తీసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని, అవసరమైన ధృవపత్రాల ప్రతులతో పాటు నవంబర్ 10లోగా ప్రభుత్వ మహిళా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్‌కు లేదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.దరఖాస్తుతో పాటు పదవ తరగతి, ఇంటర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు, నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివినట్లు తెలిపే అధ్యయన, అవసరమైన నివాస ధృవీకరణ పత్రం జత చేయాలని తెలిపారు.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నవంబర్ 15 నాటికి పూర్తి చేయనున్నట్లు, తరగతులు నవంబర్ 16 నుంచి ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ పి. అనురాధ దేవి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8919393686, 8374706381 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందిస్తు విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతగా పనిచేయాలని కుమురం భీం జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు.కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు,పెండింగ్ కేసుల వివరాలు కేసుల దర్యాప్తు పురోగతి,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తు,వారి సమస్యలను ఓపికగా విని,చట్టపరిధిలో సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని,కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉంటు,అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.గ్రామస్థాయిలో పోలీసులపై ప్రజలకు నమ్మకం,విశ్వాసం పెంపొందించేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని,విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు,క్రమశిక్షణ,సమయపాలన పాటిస్తు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు.ఈ తనిఖీలో కౌటాల సిఐ సంతోష్,ఎస్సై కమలాకర్,సిబ్బంది పాల్గొన్నారు

హెచ్-సిటీ గ్రేడ్ సెపరేటర్ పనులను పరిశీలించిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్

పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.. అధికారులకు ఆదేశాలు



సైబరాబాద్, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్ల వద్ద జరుగుతున్న హెచ్-సిటీ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణ పనులతో పాటు, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న రహదారుల విస్తరణ పనులను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ తనిఖీలో ముఖ్య ఇంజినీర్, ముఖ్య నగర ప్రణాళిక అధికారి, జోనల్ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ సిటీ ప్లానింగ్ అధికారి, ఉప కమిషనర్, కార్యనిర్వాహక ఇంజినీర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పూర్తి చేయడానికి ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రేడ్ సెపరేటర్లు, రహదారుల విస్తరణ పనులు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సైబరాబాద్ పరిధిలో పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను చేపడుతోందని వెల్లడించారు.

ఇందిరాగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



లోకల్ గైడ్ 4కామారెడ్డి టౌన్ : విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి పట్టణంలోని ఇంద్రచౌక్ వద్ద ఏర్పాటు చేసిన మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరాగాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తి ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన ఇందిరాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమైన విషయమని, ఇటువంటి ఘటనలు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉంటాయని నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. నిందితుడిని గుర్తించి చట్టపరంగా శిక్షించే వరకు ఈ ఘటనపై న్యాయం జరగాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోనె శ్రీనివాస్, కౌన్సిలర్లు షేరు, జావిద్, ఇప్ప శ్రీనివాస్ , లడ్డు, సిద్దిక్ , అజ్మత్, ఖదీర్, విజయ్, చాట్ల రాజేశ్వర్, కాళ్ల గణేష్, సిరాజ్, లక్క పతిని గంగాధర్, రామ్మోహన్, సంతోష్, సుధాకర్ రెడ్డి, రెహాన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలబడాలి

కరువు వేళ మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

రుణాల వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి చేయొద్దు

రుణాలు ఇచ్చి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి

పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా





కరీంనగర్ నవంబర్ 4 లోకల్ గైడ్ ప్రతినిధి : ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నందున అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. బ్యాంక్ అధికారులను ఆదేశించారు. కరువు వేళ సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించి పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని కలెక్టర్ కోరారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారితో కలిసి ఎల్ డీఎం ఉమా శంకర్, ఆర్ బీఐ ఏజీఎం చిరంజీవి, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, ఇతర బ్యాంక్ ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు అందించాల్సిన రుణ సదుపాయాలు, రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, హుజురాబాద్ మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా గుర్తించిందన్నారు. పాక్షిక కరువు మండలాల్లో 36 నెలల వరకు(ఏడాది మారటోరియం+24 నెలలు) రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరువు పరిస్థితుల కారణంగా రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్యాంకర్లు బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడవద్దని స్పష్టం చేశారు. అర్హులైన రైతులకు కొత్త రుణాలు అందించి వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల కు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి.. రైతు వేదికలు, గ్రామసభల ద్వారా బ్యాంకులు అందిస్తున్న సేవలు వివరించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా రైతులకు అందించిన రుణాలపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలి జిల్లా వ్యాప్తంగా అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను అర్హులకు బ్యాంకు సిబ్బంది అందించేలా చర్యలు చేపట్టాలన్నారు ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారంలో అందరూ పాల్గొనాలి. జిల్లాలోని ప్రతి పౌరుడికి బ్యాంకింగ్, బీమా, పింఛను సదుపాయాలు అందించడమే లక్ష్యంగా జరుగుతున్న ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారంలో ప్రజలు పాల్గొనాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. బ్యాంకు ఖాతాల పునరుద్ధరణ, ఈ కేవైసీ , బ్యాంకుల అందించే బీమా పథకాలు, ఇతర రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటుల్ల రెండ్డి

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చెరువుల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్

-భద్రత, ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదు..డాక్టర్ఎం.రమేష్



సైబరాబాద్, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నం చెరువు, తమ్మిడికుంట చెరువులను సందర్శించి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యటన సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా అవసరమైన అన్ని చర్యలను పకడ్బందీగా చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, మాదాపూర్ డివిజన్ ఏసీపీ సీహెచ్. శ్రీధర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్‌తో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కమిషనర్ అధికారులకు స్పష్టం చేశారు.

కన్నీటి కుటుంబానికి ఆపన్నహస్తం.. ఎల్‌హెచ్‌పీఎస్!

మృతుడి కుటుంబానికి పరామర్శ.. 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకుల పంపిణీ



కారేపల్లి, నవంబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్):ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు. కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చిమన తండాకు చెందిన గుగులోత్ వెంకటేష్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురువారం నిర్వహించనున్న దశదిన కర్మల నేపథ్యంలో కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట కల్పించాలనే ఉద్దేశంతో 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ సింగరేణి మండల అధ్యక్షుడు గుగులోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షుడు గుగులోత్ ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారికి చేతనైన సహాయం అందించడమే నిజమైన మానవత్వమని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవతా విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర బేరి రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు బాధావత్ అనిత బాయి, ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి అజ్మీర నాగేశ్వరరావు నాయక్, సింగరేణి మండల అధ్యక్షుడు గుగులోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షుడు గుగులోత్ ప్రసాద్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర కిషోర్ నాయక్, బాధావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.o

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డిజిటల్ మోసాల నివారణకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి


సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్



సైబరాబాద్, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నవంబర్ 2026ను సైబర్ క్రైమ్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, డీసీపీ (సైబర్ క్రైమ్స్) పుష్ప హాజరయ్యారు. కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ వేదికలను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఇతరులతో పంచుకోకూడదని, సైబర్ భద్రతపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు. గుర్తుతెలియని ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని, నకిలీ పెట్టుబడి ఆఫర్లు, ఉద్యోగ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తెలియని కస్టమర్ కేర్ నంబర్లు, అనుమానాస్పద వీడియో కాల్స్‌ను నమ్మవద్దని, సోషల్ మీడియా ఖాతాలకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఏ) ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పిల్లలకు సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు, నకిలీ ప్రొఫైల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. “సైబర్ ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా ఎఎఎ.ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని” పోలీసులు సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని తగ్గించడంతో పాటు నేరస్థులపై తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని కమిషనర్ తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ సురక్షిత డిజిటల్ పద్ధతులను పాటించాలని, సైబర్ నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సింగరేణి ప్రజల ఆశీస్సులు కోరిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దంపతులు!

డాక్టర్ గాయత్రి--రామ్ నాయక్‌ల నిశ్చితార్థ వేడుకకు హాజరుకావాలని ఆత్మీయ ఆహ్వానం



కారేపల్లి, నవంబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్): వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఆయన సతీమణి మాలోత్ లలిత దంపతులు సింగరేణి మండల ప్రజలకు ఆత్మీయ ఆహ్వానం పలికారు. తమ కుటుంబంలో జరగనున్న శుభకార్యమైన డాక్టర్ గాయత్రి, రామ్ నాయక్‌ల నిశ్చితార్థ వేడుకకు మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన జంటను ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 9:45 గంటలకు హైదరాబాద్‌లోని జూబ్లీ కన్వెన్షన్, జూబ్లీ హాల్స్‌లో నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని తమ ఇంటి వేడుకగా భావించి, ప్రతి ఒక్కరూ విచ్చేసి నూతన వధూవరులకు ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే దంపతులు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలతో మమేకమవుతూ ఆత్మీయ సంబంధాలను కొనసాగిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దంపతులు తమ కుటుంబ వేడుకకు మండల ప్రజలను ప్రత్యేకంగా ఆహ్వానించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన జంటకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ సింగరేణి మండల ప్రజలందరికీ ఎమ్మెల్యే దంపతులు ఆహ్వానం పలికారు.

మంథనిలో ఇసుక లారీల మృత్యుఘోషకు అడ్డుకట్ట ఎప్పుడు..

మరో ప్రాణం బలి.. ప్రభుత్వానికి ప్రజల భద్రత పట్టదా

మంత్రి శ్రీధర్ బాబుకు బీజేపీ నాయకులడు చల్లా నారాయణ సూటి ప్రశ్న!



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : మంథని నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా, లారీల అతివేగంతో సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం ఇసుక లారీ అతి దారుణంగా ఢీకొని పోత స్వామి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న చల్లా నారాయణ రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా చల్లా నారాయణ రెడ్డి మాట్లాడుతూ...

“మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇసుక లారీల ఇష్టారాజ్యం, అతివేగం వల్ల రోజురోజుకూ ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఇసుక రవాణాపై ఉన్న శ్రద్ధ స్థానిక ప్రజల ప్రాణాలపై మంత్రి శ్రీధర్ బాబుకు లేదు.అని ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాదు, అసలు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ఇసుక లారీల వల్ల ప్రజల భద్రత గాల్లో కలిసిపోతుంటే మీ పాలన ఏం చేస్తోంది?” అని ఘాటుగా ప్రశ్నించారు.అక్రమ ఇసుక రవాణాకు, లారీల అతివేగానికి తక్షణమే అడ్డుకట్ట వేయాలని, మహాదేవపూర్ ప్రజలకు తగిన భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబంలో ఆయన కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.అని మండలంలో ఇసుక లారీల రవాణాపై కఠిన నియంత్రణ విధించాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రశ్నిస్తామని, పోరాటం చేస్తామని చల్లా నారాయణ రెడ్డి హెచ్చరించారు.

నీటి సంరక్షణ చర్యలలో ప్రజలు భాగస్వాములు కావాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఎల్ నినో కారణంగా రాబోవు కాలంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉన్నందున నీటి సంరక్షణ చర్యలలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.బుధవారం దండేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించి వివిజి రామ్ జి పథకంలో నీటి సంరక్షణ చర్యలు,అభివృద్ధి పనుల నిర్వహణ అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నీటి నిల్వకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని,నీటి సంరక్షణ చర్యలు పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు.వివిజి రామ్ జీ క్రింద ఇంకుడు గుంతలు,నీటి తొట్టెలు,నీటి కుంటలు,పంట కుంటలు,వాననీటిని ఒడిసి పట్టే పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం వంటి నీటిని నిల్వ చేసే పనులకు ప్రాధాన్యత ఇచ్చి,అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలతో పనులు చేయించాలని సూచించారు.రెబ్బనపల్లి గ్రామంలో వ్యవసాయ కుంటను పరిశీలించి,పనులలో నిమగ్నమై ఉన్న 50మంది కూలీలతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.కూలీ వేతనం,పెన్షన్ దరఖాస్తులు,త్రాగునీరు,సౌకర్యాల కల్పన అంశాలపై సమీక్షించారు.లింగాపూర్,మాకూలపేట్ గ్రామాల పరిధిలోని అటవీ భూములలో చేపట్టిన ఖండిత కందకాల పనులను పరిశీలించి కూలీలతో వారి సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ క్రింద త్రాగునీటి సరఫరా సమస్య అధికారి దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడు ఫోన్ ద్వారా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమర్పించి మేట్లకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.వివిజి రామ్ జి పథకం క్రింద ఉన్న వివిధ రకాల పనులను ఉపయోగించుకోవాలని,గ్రామాలలో పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులు చేపట్టాలని,ప్రతి గ్రామంలో కూడా కనీసం 50నుండి 60మందికి తగ్గకుండా కూలీలు ప్రతిరోజు ఉపాధి హామీ పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పుష్కర్ ఘాట్ ను సందర్శించి పనులను పరిశీలించారు.ఇరిగేషన్,మిషన్ భగీరథ,పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.గూడెంలోని జిల్లా పరిషత్ పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.రెబ్బనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు.వెల్గనూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు.ద్వారక గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి తరగతి గదులు,మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన అంశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించబడిన మ్యాజిక్,ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ,వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్,మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ అమృత్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విదేశీ పౌరులకు వసతి కల్పించే ప్రతి ఒక్కరూ

ఫార్మ్- ఆన్‌లైన్ నమోదు తప్పనిసరిగా చేయాలి .

ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : భారతదేశానికి వచ్చే విదేశీ పౌరులకు వసతి కల్పించే హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, పీజీ వసతులు, హాస్టళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, హోమ్‌స్టేలు, ప్రైవేట్ ఇళ్ల యజమానులు తదితరులు ఇమ్మిగ్రేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, హైదరాబాద్ ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ జారీ చేసిన పబ్లిక్ అడ్వైజరీ ప్రకారం విదేశీ పౌరుల రాకపోకలకు సంబంధించిన వివరాలను నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వసతి కల్పించే వారి చట్టబద్ధమైన బాధ్యత అని తెలిపారు.

ఫార్మ్- నమోదు తప్పనిసరి

ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025లోని సెక్షన్ 8 ప్రకారం విదేశీ పౌరులకు వసతి కల్పించే వ్యక్తులు, సంస్థలు వారి రాక, నిష్క్రమణ వివరాలను ఫార్మ్ (గతంలో ఫార్మ్-జ) ద్వారా ఆన్‌లైన్‌లో సంబంధిత అధికారులకు తెలియజేయాలి. ఈ నిబంధనలు ఓ సి ఐ కార్డు కలిగిన విదేశీ పౌరులు, నేపాల్, భూటాన్ పౌరులతో సహా వర్తించే విదేశీ పౌరుల విషయంలో పాటించాల్సి ఉంటుందని సూచించారు. విదేశీ అతిథి వచ్చిన 24 గంటల్లోగా సంబంధిత వివరాలను నమోదు చేయాలని, నమోదు చేసిన రికార్డులను ఒక సంవత్సరం పాటు భద్రపరచాలని తెలిపారు.హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, ఎయిర్బ్ వసతులు, పీజీలు, హాస్టళ్లు మాత్రమే కాకుండా విదేశీ అతిథులకు వసతి కల్పించే ప్రైవేట్ ఇళ్ల యజమానులు, హోమ్‌స్టే నిర్వాహకులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఇతర వసతి ప్రదాతలు కూడా తమకు వర్తించే నిబంధనలను తెలుసుకుని అమలు చేయాలని ఎస్పీ సూచించారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

విదేశీ పౌరులకు వసతి కల్పించే వారు అధికారిక వెబ్‌సైట్ https://indianfrro.gov.in ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి. ముందుగా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, అవసరమైన వివరాలు సమర్పించి, సంబంధిత కార్యాలయం నుంచి లాగిన్ వివరాలు పొందిన అనంతరం విదేశీ అతిథుల వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయాలి. వసతి ప్రదాతలు తమకు వర్తించే మాడ్యూల్, అవసరమైన పత్రాలు, సమర్పణ విధానం గురించి అధికారిక పోర్టల్‌లోని సూచనలను అనుసరించాలని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విదేశీ పౌరుల వివరాలను నిర్ణీత సమయంలో నమోదు చేయకపోవడం, చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ లేదా వీసా లేకుండా విదేశీయులకు వసతి కల్పించడం, నకిలీ ప్రయాణ పత్రాలను ఉపయోగించడం, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్రమంగా దేశంలో ఉండటం వంటి ఉల్లంఘనలకు సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం జరిమానాలు, క్రిమినల్ ప్రాసిక్యూషన్ లేదా ఇతర చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు కూడా తమకు వర్తించే ప్రత్యేక రిపోర్టింగ్ నిబంధనలను పాటించాలని సూచించారు.


విదేశీ పౌరులు కూడా నిబంధనలు పాటించాలి

భారతదేశంలో నివసిస్తున్న విదేశీ పౌరులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, వీసా కలిగి ఉండాలని, వీసా నిబంధనలకు అనుగుణంగా తమ నివాసాన్ని కొనసాగించాలని సూచించారు. నివాస చిరునామా మారినప్పుడు వర్తించే విధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, పాస్‌పోర్ట్ లేదా వీసా పోగొట్టుకున్న సందర్భంలో వెంటనే స్థానిక పోలీసులకు, ఖీ==ా అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులు తమ వీసా నిబంధనలను పాటించడంతో పాటు విద్యాసంస్థ లేదా కోర్సు మార్పులకు సంబంధించిన వివరాలను అవసరమైన విధంగా అప్‌డేట్ చేయాలి. తప్పుడు పత్రాలను సమర్పించడం, వీసా గడువు దాటిన తర్వాత దేశంలో కొనసాగడం, అనుమతి లేని కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.విదేశీ పౌరులకు వసతి కల్పించే యజమానులు, నిర్వాహకులు ఈ నిబంధనలపై అవగాహన పెంచుకుని సకాలంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ కోరారు. చట్ట నిబంధనలను పాటించడం ద్వారా అనవసరమైన చట్టపరమైన ఇబ్బందులను నివారించుకోవచ్చని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం మాదిగ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడం హర్షణీయం.

ప్రభుత్వ విప్ వేముల వీరేశం కి కృతజ్ఞతలు

తెలంగాణ సేర్ఫ్ మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాషపాక చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : మాదిగ ఉద్యోగులకు ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి కి,రాష్ట్ర ప్రభుత్వానికి ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ని తెలంగాణ సెర్ఫ్ మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాషపాక చంద్రశేఖర్ , ఇతర మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపినందుకు వేముల వీరేశం కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు కొంపెల్లి భిక్షపతి, మందుల సైదులు, గాదె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో సింగరేణి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ బైరు గోపి

వాగులు, వంకలు దాటొద్దు.. అత్యవసరమైతేనే బయటకు రావాలి..

పోలీసుల సూచనలు పాటించాలి



కారేపల్లి, నవంబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్) : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సింగరేణి మండల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ఎస్ఐ బైరు గోపి సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, పలు ప్రాంతాల్లో రహదారులపై వరద నీరు చేరుతున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న సమయంలో వరద నీటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు. నీటి ప్రవాహం తక్కువగా కనిపించినప్పటికీ దాని వేగాన్ని అంచనా వేయలేమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని తెలిపారు. పశువుల కాపరులు వర్షాల సమయంలో పశువులను వాగులు, వంకల సమీప ప్రాంతాలకు తీసుకెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, పిల్లలను చెరువులు, కుంటలు, నీరు నిలిచిన ప్రాంతాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, వరద ఉధృతి ఉన్న ప్రాంతాల్లో రాకపోకలను నియంత్రిస్తూ ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు. పోలీసుల సూచనలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని, వర్షాల సమయంలో అప్రమత్తతతో వ్యవహరించి తమ ప్రాణాలను, కుటుంబ సభ్యుల భద్రతను కాపాడుకోవాలని ఎస్ఐ బైరు గోపి విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

ఏసీబీ వలలో బజార్‌హత్నూర్ ఎస్సై రమేష్

రూ.50 వేల లంచం డిమాండ్.. రూ.40 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ.. పోలీస్ స్టేషన్‌లో సోదాలు



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 4 : ఆదిలాబాద్ జిల్లాలో అవినీతి పోలీస్ అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకుంటున్నారు. ఓ కేసు వ్యవహారంలో రూ.50 వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడు. చివరకు రూ.40 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రమేష్ అవినీతి బాగోతం వెలుగుచూసింది. ఓ కేసు విషయంలో రూ.50 వేల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అయితే అంత ఇచ్చుకోలేనని బాధితుడు బతిమాలడంతో.. చివరకు రూ.40 వేల రూపాయలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఎస్. ఐ .వేధింపులు భరించలేని బాధితుడు నేరుగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ మధు సిబ్బందితో కలిసి వల పన్నారు. డీఎస్పీ మధు ఆధ్వర్యంలో అధికారులు పక్కా ప్రణాళికతో వ్యవహరించి.. బాధితుడి నుంచి ఎస్ఐ రమేష్ రూ.40 వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే ఎస్ఐ రమేష్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు పోలీస్‌స్టేషన్‌లో సోదాలు నిర్వహించారు. కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే వెంటనే తమను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ మధు ఈ సందర్భంగా సూచించినట్లు కథనంలో పేర్కొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు,

ప్రజాప్రతినిధులు కృషి చేయాలి: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 4 : జిల్లాలో అమరజీవి కుంరం సూరు 29వ వర్ధంతి వేడుకలను ఐటీడీఏ ఆధ్వర్యంలో బుధవారం ఉట్నూర్ మండలం కొలం గూడ గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్, ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు కుంరం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. భూ సమస్యలు, అటవీ హక్కుల గుర్తింపునకు సంబంధించి కోర్ ఏరియాలు, భూమి కేటాయింపులు, అటవీ ప్రాంత





హక్కులపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి గిరిజన బిడ్డలకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గిరిజనులు తమకు లభించిన చట్టపరమైన హక్కులను, కోర్టుల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో కొలమ్ జాతికి చెందిన సుమారు 7,000 కుటుంబాలు ఉన్నాయని, 9 శాఖల ద్వారా పీఎం జన్మన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలు, పోడు భూముల సమస్యలు, అలాగే ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్టంలోని కొలమ్, నివాసం, కమ్యూనిటీ అనే మూడు రకాల హక్కులపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే అర్హులైన వారికి తగిన ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రంలో ప్రత్యేక ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, విద్యార్థులు విద్య, ఉద్యోగ రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను అనుసరించాలని, వాటిని భావితరాలకు అందజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉన్నతంక స్థిరపడాలని సూచించారు. ఐటీడీఏ పీవో మంద మకరందు మాట్లాడుతూ, ఐటీడీఏ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీలకు రావలసిన బకాయిల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఉపాధి పనుల దినాలు తక్కువగా ఉన్నప్పటికీ ప్రస్తుతం మెరుగైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు, రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు, సంఘ నాయకులు, కొలమ్ కుల బాంధవులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 9 మందికి జైలు శిక్ష

21 కేసుల పరిష్కారం.. రూ.30,100 జరిమానా విధించిన మేడ్చల్ కోర్టు



సైబరాబాద్, నవంబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు నమోదు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ (డీడీ) కేసుల్లో 9 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. బుధవారం మేడ్చల్‌లోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి-కమ్-7వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మొత్తం 21 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కేసుల్లో ఒకటి కంటే ఎక్కువసార్లు మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి జైలు శిక్ష విధించడంతో పాటు మొత్తం రూ.30,100 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. జైలు శిక్ష పొందిన వారిలో ఒకరికి 3 రోజులు, ఐదుగురికి 5 రోజులు, ఒకరికి 7 రోజులు, ఇద్దరికి 10 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల సొంత ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వాహనదారులు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనం నడపవద్దు.. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడండి అని మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కోరారు.

కారేపల్లి రైతన్నపై తుఫాను దెబ్బ..

నీట మునిగిన పత్తి, వరి!

రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు.. దెబ్బతింటున్న చేతికొచ్చే పంటలు

-- నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని రైతుల వేడుకోలు






కారేపల్లి, నవంబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్): తుఫాను ప్రభావంతో కారేపల్లి మండల వ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతన్నను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నిరంతర వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారగా, వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. చేతికొచ్చే దశలో ఉన్న పత్తి, వరి పంటలు వర్షపు నీటిలో చిక్కుకోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో పత్తి, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం నెలకొంది. పత్తి కాయలు తడిసి పంట నాణ్యత దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే సాగు కోసం అధిక పెట్టుబడులు పెట్టి అప్పులపాలైన రైతులకు ఈ అకాల వర్షాలు మరింత భారంగా మారాయి. పంట చేతికందే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మరోవైపు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అంతర్గత రహదారులు బురదమయంగా మారడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసరంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రహదారులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పత్తి, వరి పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించి సమగ్రంగా అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని మండల రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది.

ఆదివాసీల హక్కుల కాపాడేందుకు తోడుంటా...

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పలవాగు ప్రాంతంలో బుధవారం నిర్వహించిన ఆదివాసీల సంప్రదాయబద్ధమైన దండారి దర్బార్ ఉత్సవాలకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదివాసీల హక్కులకు కాపాడేందుకు తాను ఎల్లప్పుడు తోడుంటానని తెలిపారు.వారి అఖిల సాధనకు వారితో పాటు పోరాటాలు చేసేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నర్రా కిరణ్ సతీమణి వేదశ్రీ,బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన నాయకులు నూనె సమ్మయ్య,సదానందం తండ్రి ఎర్రయ్య ఇటీవల మరణించిగా వారి ఇండ్లకు వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షులు రమణారెడ్డి,దేవాపూర్ సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు సత్యపాల్ రావు,మాజీ ఎంపీపీ సుభాష్ రావు,గణేష్ గౌడ్,కొత్తపల్లి మహేందర్,కర్రె శంకర్,గంధం తిరుపతి,పాయవేణి మల్లేష్,పనస గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ రైతుల భూముల్లో గిరిజనేతరుల దౌర్జన్యం..

- రెండెకరాల వరి పంటను ట్రాక్టర్ తో దున్నిన గిరిజనేతరుడు..





వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా వాజేడు మండలంలోని అరుగుంటపల్లి జి గ్రామ సరిహద్దు సర్వే నంబర్ 12/1 గల భూమి లో ఏ ఎన్ ఎస్ నాయకులు సందర్శించడం జరిగినది ఆదివాసి మహిళా రైతూ మడకం సుగుణ తన పొలంలో పంట వేసుకున్నారు ఒక వారంలో పంట చేతికి వస్తుంది అనుకునే లోపే పక్కనే తన పొలానికి అనుకోని వున్న కొప్పుల కృష్ణ వారి కుమారుడు కొప్పుల మహేష్ అనే గిరిజనేతరులు తన పొలాన్ని ట్రాక్టర్ తో రోటావేటర్ వేశారు అది చూసిన రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుంది అనుకునే లోపే బుగ్గిపాలు చేశారని కన్నీరు మున్నీరు అయి ఆదివాసి నాయకులకు తమగోడు చెప్పుకున్నారు అదివిన్న ఏ ఎన్ ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు అరుగుంటపల్లి జి గ్రామ సరిహద్దు సర్వే నంబర్ 12/1 లో కి వెళ్లి సందర్శించడం జరిగినది వారు చెప్పింది యదార్థం మరి ఈ ప్రాంతంలో 1/70 చట్టం అమలు లో ఉన్నప్పటికీ గిరిజనేతరులు అమాయక ఆదివాసీలపై దౌర్జన్యం దమనకాండలు జరుగుతూనే ఉన్నవి మరి ఆదివాసీలకోరకు పనిచేయవలసిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు ఇక నుండి అయినా అధికారులు సారవ తీసుకొని పంట చేనును నాశనం చేసిన గిరిజనేతరులపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్,ఆదివాసి నవనిర్మాణ సేనా రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శులు తల్లాడి ప్రసాద్ ,యలం అశోక్ , నాయకు కోరం.మనోజ్ కుమార్ ,పీర్ల రాజు ,తల్లాడి నానబాబు, రైతులు మడకం ప్రకాశ్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

దండారి ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతికి ప్రతీకలు

ఎమ్మెల్యే పాయల్ శంకర్ సత్నాల మండలం లోని

న్యూ రాంపూర్ దండారి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆదిలాబాదు లోకల్ గైడ్ నవంబర్ 4 : ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం న్యూ రాంపూర్ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగకు ముందు ఆదివాసీలు అనాదిగా ఆచరిస్తున్న దండారి ఉత్సవాలు, గుస్సాడీ నృత్యాలు మన పూర్వీకులు అందించిన గొప్ప సాంస్కృతిక వారసత్వమని అన్నారు.ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు పంచుకుంటూ ఐకమత్యంతో పండుగ జరుపుకోవడం ఈ ఉత్సవాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆదివాసీ నృత్యాలు, సంప్రదాయాలు, పండుగలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, వీటిపై పరిశోధనలు కూడా జరుగుతున్నాయని తెలిపారు.భవిష్యత్ తరాలకు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మనిషి తన బాధలను మరచి, అందరినీ తనవారిగా భావిస్తూ సంతోషంగా జీవించాలనే గొప్ప సందేశం దండారి ఉత్సవాల్లో దాగి ఉందని పేర్కొన్నారు. దండారి ఉత్సవాల నిర్వహణకు ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గవర్నర్ ద్వారా ఏటా అందించే రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని రూ.15 వేలకు పెంచాలని కోరినట్లు గుర్తుచేశారు. ఆదివాసీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పలు పథకాలను అమలు చేస్తోందన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మన పూర్వీకులు అందించిన సంప్రదాయాలను ఉత్సాహంగా కొనసాగించాలని, ఐకమత్యంతో సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు.

తిరుమల శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే బీఎంఆర్

కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం.

స్వామివారి ఆశీస్సులు పొందిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



లోకల్ గైడ్/తాండూరు : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుమల శ్రీవారి సన్నిధికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తాండూరు ప్రజలు బాగుండాలని, పడి పంటలు సమృద్ధిగా పండి రైతు కష్టాలు తొలగిపోవాలని ప్రార్థించారు.

టిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సాజన్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన సిద్ధంశెట్టి సాజన్ ను టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు సాయి శక్తులకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో పార్టీని అని నియోజకవర్గాల్లో పటిష్టం చేయడానికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

ఘనంగా ఏ టు జెడ్ ఏజెన్సీ ప్రారంభోత్సవం



ఖమ్మం, నవంబర్ 4: లోకల్ గైడ్: నగరంలోని బోనకల్లు రోడ్డులో సెయింట్ మేరీస్ స్కూల్ పక్కన, పోలియో హోం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏ టు జెడ్ ఏజెన్సీకార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి రిబ్బన్ కట్ చేసి ఏజెన్సీని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన ఏజెన్సీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , బంధుమిత్రులు , శ్రేయోభిలాషులు పాల్గొని నిర్వాహకులు పాల్వంచ కృష్ణకు అభినందనలు తెలిపారు . అనంతరం ఏజెన్సీ నిర్వాహకులు పాల్వంచ కృష్ణ మాట్లాడుతూ, ప్రారంభోత్సవానికి విచ్చేసి తమను ఆశీర్వదించిన అతిథులు, పెద్దలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

కార్మికుల సమస్యలు తీర్చాలని గనిపై ధర్నా...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని శాంతిఖని మైన్ పై ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన రమేష్ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించి,శాంతిఖని మైన్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్ హాజరై మైన్ లపై ఉన్న పలు సమస్యల పట్ల,అదేవిధంగా సింగరేణిలో నెలకొన్న సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు.ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించి ఎక్కడి వారికి అక్కడే ఆసుపత్రిలో ఇన్వాలిడేషన్ చేయాలని,టిజి జెన్ కో,ట్రాన్స్కో నుండి రావాల్సిన 59వేల కోట్ల రూపాయలు వెంటనే సింగరేణి కంపెనీ కి ఇవ్వాలని,మైన్స్ పైన మెటీరియల్ కొరత లేకుండా సరిపడు పని ముట్లు ఇవ్వాలని,పార్ట్ పై ఇన్ కమ్ టాక్స్ రద్దు సర్కులర్ రిలీజ్ చేయాలని,సొంత ఇంటి పతకాన్ని వెంటనే సింగరేణి కార్మికులకు అందరికి ఇవ్వాలినిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్,మంతెన భాస్కర్,అమ్జాత్ ఖాన్,రాజేశం,బుచయ్య, మైన్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్ష విజ్ఞానమే భావి తరానికి బంగారు బాట

- విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథం పెరగాలి.

- ఇస్రో శాస్త్రవేత్త రఘువర్మ దిశానిర్దేశం.



లోకల్ గైడ్/బంట్వారం: విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకుని, అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఇస్రో శాస్త్రవేత్త రఘువర్మ సూచించారు. విజ్ఞాన శాస్త్రంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను తెలుసుకుంటూ, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా బంట్వారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పీఎం శ్రీ పథకంలో భాగంగా ప్రిన్సిపల్ బ్యూలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమినెంట్ స్పీకర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల పనితీరు, వాటిని అంతరిక్షంలోకి పంపించే విధానంపై వివరించారు. వాతావరణ అంచనాలు, వ్యవసాయం, సమాచార వ్యవస్థలు, జీపీఎస్ నావిగేషన్‌తో పాటు ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే గుర్తించి హెచ్చరించడంలో ఉపగ్రహాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భ్రమరాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెండెళ్లి

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు..
2.21 లక్షల కుటుంబాల్లో గృహప్రవేశాలు!



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, నవంబర్ 4: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రులు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని వివరించారు. ఇప్పటివరకు సుమారు 2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని వెల్లడించారు. మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంపై వస్తున్న సందేహాలకు మంత్రులు తెరదించారు. సుమారు రూ.40 వేల కోట్ల వ్యయంతో అమలు చేస్తున్న ఈ భారీ గృహ నిర్మాణ పథకాన్ని నిలిపివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని మంత్రులు పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరిన ప్రతి కుటుంబం ఈ దీపావళిని ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఓటు హక్కు దాని ప్రాధాన్యతపై వ్యాచరచన పోటీలు..

తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి



తల్లాడ నవంబర్ 4 : లోకల్ గైడ్ : తల్లాడ మండల పరిధిలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీల ప్రధానోపాధ్యాయులకు ఏమనగా ఎలక్ట్రోల్ లిటరసీ క్లబ్ లో భాగంగా ది 6వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించి ప్రతి పాఠశాల, కళాశాల నుండి ప్రతిభ కనపరించిన ఇద్దరు విద్యార్థులను, వారికి వచ్చిన మార్కులను అదే రోజు సాయంత్రం ఎమ్మార్సీ కార్యాలయానికి పంపించగలరు. వ్యాసరచన అంశం:- ఓటు హక్కు దాని ప్రాధాన్యత (పాఠశాల స్థాయిలో 500 నుండీ 800 పదాలు.కళాశాల స్థాయిలో 800 నుండి 1200 పదాల) వరకు, వీటితో పాటు 50 మార్కులకు బహుళైచ్ఛిక ప్రశ్న పత్రం ఇవ్వబడుతుంది.

జంగాలపల్లి పల్లి ఇంటింటికి లో దోమలమందు స్ప్రే కార్యక్రమం..



వాజేడు, లొకల్ గైడ్ ప్రతినిధి :-వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గ్రామాలలో ఏటూరు నాగారం ఐటిడిఏ పి.ఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ నాగారం గ్రామం జంగాలపల్లి లో గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వాజేడు వైద్యాధికారి యోషిత పర్యవేక్షణలో ఇంటింటి దోమల మందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత గురించి దోమల మందు ఇంటి లోపల మరియు దోమల పిచికారి ఆవు పాకలు మరియు మేకల పాకలో పిచికారి చేయాలని సిబ్బందికి వైద్యాధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బోదిబోయిన స్వరూప, వారి సిబ్బందితో టామ్ టామ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రేపు బాలికల వసతి గృహమునందు దోమల మందు పిచికారి కార్యక్రమం జరుగును వైద్యాధికారి యోషిత వైద్య సిబ్బంది హెచ్.ఈ.ఓ కోటిరెడ్డి.హెచ్.వి వెంకటరమణ ఆశా కార్యకర్తలు లక్ష్మి,శాంత కుమారి,దేవి,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

ఆకలితో ఉన్నవారికి అన్నం..
ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం

చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

మహబూబాబాద్‌కు చెందిన క్యాన్సర్ బాధితురాలి భర్తకు బస్సు చార్జీల కోసం ఆర్థిక సహాయం



కుత్బుల్లాపూర్ నవంబర్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి) : ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కంటే గొప్ప మానవసేవ మరొకటి లేదని చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు, జాతీయ ఉత్తమ యోజన అవార్డు గ్రహీత డాక్టర్ కె. సుధారాణి అన్నారు.చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులు, నిరుపేదలు, నిరాశ్రయులు, ఆకలితో ఉన్న వారికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా 200 మందికి పైగా అన్నదానం చేసి వారి ఆకలిని తీర్చారు.ఈసందర్భంగామహబూబాబాద్‌కు చెందిన క్యాన్సర్ బాధితురాలి భర్త కిష్టయ్య ఆర్థిక ఇబ్బందులతో స్వగ్రామానికి తిరిగి వెళ్లేందుకు కనీసం బస్సు చార్జీలు కూడా లేవని తెలియజేయడంతో డాక్టర్ సుధారాణి తనవంతు సాయంగా రూ.200 అందజేశారు. ఆపదలో ఉన్నవారికి చేతనైనంత సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సహాయం అందించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవారు, అనాథలు, అభాగ్యులు, విధివంచితులకు చేయూతనివ్వడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం అన్నదానానికే పరిమితం కాకుండా అవసరంలో ఉన్నవారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.వచ్చే జనవరి నెలలో విధివంచితులకు ఆశ్రయం కల్పించాలనే సంకల్పంతో చేయూత ఆశ్రయ కుటీరం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆశ్రయం లేని నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడం, ఆపదలో ఉన్నవారికి చేతనైన సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని ఆమె పిలుపునిచ్చారు. మానవత్వం, సేవాభావంతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని డాక్టర్ సుధారాణి పేర్కొన్నారు

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

బియ్యం కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రతి బియ్యం విక్రయ కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి

బీపీటీ, కేఎన్ఎం రకాలు కిలో రూ.66, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79

నిబంధనలు ఉల్లంఘిస్తే సరుకును స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం

బియ్యం ధరల నియంత్రణపై సంబంధిత అధికారులు, లీగల్ మెట్రోలజి, మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ విక్రయదారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్- 04: లోకల్ గైడ్: జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని, బియ్యం కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లాలో బియ్యం ధరల నియంత్రణ, సరఫరా వ్యవస్థ నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, లీగల్ మెట్రోలజి, మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ విక్రయదారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ బియ్యం నిత్యావసర వస్తువని, ప్రజలకు నిర్ణీత ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో బియ్యం విక్రయించే ప్రతి దుకాణంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను స్పష్టంగా తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి ఏ పరిస్థితుల్లోనూ బియ్యం విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ. 66, ఆర్ఎన్ఆర్., తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ. 79గా రిటైల్ విక్రయ ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరలను ప్రతి రిటైల్ వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.బియ్యం మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలపై స్పష్టమైన సమాచారం అందించాలని, సరఫరా వ్యవస్థలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో బియ్యం నిల్వలు, సరఫరా, విక్రయాలపై అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. బియ్యం కృత్రిమ కొరత సృష్టించడం, నిల్వలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని వ్యాపారులకు సూచించారు. వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలను ఉల్లంఘించి బియ్యం విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమంగా నిల్వలు దాచిపెట్టినా వెంటనే సరుకును స్వాధీనం చేసుకొని వేలం వేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో బియ్యం ధరల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మిల్లర్ల నుంచి రిటైల్ వ్యాపారుల వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అమలయ్యేలా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డి ఎం సివిల్ సప్లయ్ మల్లికార్జున బాబు, లీగల్ మెట్రోలాజి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ విక్రయదారులు, శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించాలి.


పిల్లలను ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలి.

జిల్లా కలెక్టర్ బి చంద్ర శేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : జిల్లాలో బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్, యూనిసెఫ్ అధికార ప్రతినిధి ఫిలిప్ లతో కలిసి బాలల సంరక్షణ మరియు బలోపేతం పై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ కారణాలతో మధ్యలోనే చదువు మానేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలకు, కళాశాలలకు హాజరుకాని పిల్లలను గ్రామాల వారీగా గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్య ప్రాముఖ్యతను వివరించాలని బాల కార్మికులు,బాల్య వివాహాలు,ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు తదితర కారణాలతో చదువుకు దూరమైన పిల్లలను గుర్తించి, వారికి ప్రభుత్వ పాఠశాలల్లో తిరిగి ప్రవేశం కల్పించాలని అలాగే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో లాంటి రంగాల్లో ఆసక్తి ఉన్నా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యను కొనసాగించేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు గ్రామస్థాయి అధికారుల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రమాదకర వృత్తులలో చేసే పిల్లలు,ఇటుక బట్టీలలో పనిచేసే పిల్లలను గుర్తించి వారికి తగిన రక్షణ, పునరావాసం, విద్య మరియు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాలల సంరక్షణ కు కమిటీలను బలోపేతం చేసి, బాలల సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా సక్రమ మార్గంలో వెళ్లేలా చూడాలని అన్నారు.యూనిసెఫ్ ప్రతినిధి ఫిలిప్ మాట్లాడుతూ బాలల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం "యువ నేస్తం" అనే కార్యక్రమం ఒక రక్షణ కవచంలా పని చేస్తుందని, ఈ కార్యక్రమం ద్వారా చెడు మార్గంలో వెళ్లే పిల్లలను గుర్తించి వారికి సూచనలు చేస్తూ పునరావాసం కల్పించి వారి జీవితాలను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అదనపు ఎస్పి రమేష్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి లావణ్య, డి ఈ ఓ సుసిందర్ రావు, డి ఐ ఈ ఓ దస్రు నాయక్, డి పి ఓ తరుణ్ చక్రవర్తి ,డి వై ఎస్ ఓ అక్బర్ అలీ, ఆర్ సి ఓ లు, డి సి ఓ, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఈనెల 6న బుగ్గ ఆలయంలో వేలం



శ్రీ బుగ్గ రాజేశ్వరి స్వామి దేవాలయము,
నల్లగొండ ప్రతినిధి, దేవాలయ విభాగము, నల్లగొండ జిల్లా
సెం.ఎ.నెం.బి/2026-2 తేదీ : 02-11-2026
బహిరంగ వేలం ప్రకటన (సార్వ టెండరు)
అందు మూలముగా మన్ని ప్రకారం తెలియజేయునది ఏమనగా ! మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలము, కన్నాల గ్రామంలోని శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో లడ్డుపులిహోర ప్రసాదము అమ్ముకొను హక్కు పొందుటకు ఈనెల 6న ఉదయం 11:30 గంటలకు బహిరంగ వేలం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించినట్లు ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఆసక్తి గల వారు సకాలములో బహిరంగ వేలమునకు హాజరు కావాలని కోరారు.లడ్డు పులిహోర ప్రసాదముల విక్రయము నవంబర్10నుండి 31-03-2027 వరకు లైసెన్స్ హక్కు పొందుటకు ఆసక్తి గలవారు బహిరంగవేలం పాటకు ముందుగానే 10వేల రూపాయలు డిపాజిట్ నగదు చెల్లించాలని,ఆధార్ జిరాక్స్,బ్యాంక్ పాసుబుక్,సంతకము చేసిన 2బ్యాంక్ చెక్కులు,100రూపాయల విలువ గల బాండ్ పేపర్ సమర్పించి బహిరంగవేలం నందు పాల్గొనవచ్చని తెలిపారు.హెచ్చు పాటదారుడు పాట ముగిసిన వెంటనే 60శాతం సొమ్మును చెల్లించాలని,వేలం పాటకు సంబంధించిన షరతులు వేలముల ప్రారంభమునకు ముందుగానే చదివి వినిపించబడునని తెలిపారు.వివరాలకు 9618307962,9866583163 సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఈఓ పేర్కొన్నారు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సర్పంచ్ బండెయ్య.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పని కల్పించాలనే ఉద్దేశంతోనే గ్రామీణ ఉపాధి హామీ పథకంను అమలు చేస్తుందని గ్రామ సర్పంచ్ బండెయ్య ఉపాధి కూలీలతో అన్నారు.బుధవారం వారు ఎల్కగూడెం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి చేపడుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండెయ్య మాట్లాడుతూ మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం ద్వారా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని దింతో పంటల దిగుబడి చాలా తగ్గిందన్నారు. లేనినో ప్రభావంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయాని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనుల ద్వారా లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండెయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ పంట రుణాలు అందిస్తాం.

డీసీసీబీ అధికారి టి. మమత..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : మహాజనసభలో లేవనెత్తిన సమస్యలన్నిటిని త్వరలోనే పరిష్కరించి అర్హులైన రైతులందరికీ పంట రుణాలు అందజేస్తామని డీసీసీబీ జిల్లా సహకార అధికారి టి.



మమత పేర్కొన్నారు. బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ 105వ వార్షిక మహాజన సభ సమావేశాన్ని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్యాంకు పరిపాలన, ఆర్థిక లావాదేవీలు, వార్షిక నివేదిక తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గత మహాజన సభలో ఆమోదించిన తీర్మానాలను ధృవీకరించడంతో పాటు, మార్చి 31న ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 105వ వార్షిక నివేదికను ఆమోదించే అంశాన్ని పరిశీలించారు. అలాగే స్టాట్యూటరీ ఆడిటర్, చార్టర్డ్ అకౌంటెంట్ జారీ చేసిన ఆడిట్ సర్టిఫికెట్, జమా ఖర్చుల పట్టిక, ఆస్తులు-అప్పుల పట్టిక, లాభనష్టాల ఖాతాలను ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ డి సి సి బి, టి.మమత మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్, ఖర్చుల వివరాలను పరిశీలించడం జరిగిందని బడ్జెట్‌ను మించి జరిగిన ఖర్చులకు ఆమోదం తెలపడం వంటి అంశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు ఆర్జించిన లాభాలను బ్యాంకు బైలాస్ నిబంధన నంబర్ 19 ప్రకారం పంపిణీ చేసి ఆమోదించడంతో పాటు, పీఐసీ అనుమతితో ప్రవేశపెట్టిన ఇతర అంశాలను కూడా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సంఘాల చైర్మన్లు లేవనెత్తిన అంశాలైన పంట రుణాల వితరణ, వసూలు, డివిడెంట్ అంశాల అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి రావులపాటి శంకర్ రావు, నాబార్డ్ డీడీఎం యం. వినయ్ కుమార్, టీజీసీఏబీ డీజీఎం బి. బాలు , నల్గొండ , సూర్యాపేట, యాదాద్రి భువనగిరి సంఘాల చైర్మన్ లు, జిఎం నర్మదా, బ్యాంకు జె ర్ ఓ ఎస్ డి మైకేల్ బోసు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

పెద్దగాంగారం లో 24 గంటల ఉపవాస ప్రార్థన పాంప్లెన్స్ ఆవిష్కరించిన దైవ సేవకులు.



వాజేడు,లొకల్ గైడ్ ప్రతినిధి : ములుగు జిల్లా వాజేడు మండలం గల యేసు క్రీస్తు ప్రార్థన మందిరం పెద్దగంగారం గ్రామం లో వాజేడు లవ్ ఆఫ్ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్స్ కలిసి నవంబర్ 24వ తారీఖున జరిగే 24 గంటల ఉపవాస ప్రార్థనలకు సంబందించిన పంప్లెట్స్ ను బిషప్ జాకబ్ అయ్యగారి ప్రార్థన ద్వారా ఆవిష్కరణ చేసి దైవ సేవకులకు అదించడం జరిగింది. ములుగు జిల్లాలో ఉన్న 9 మండలాల దైవసేవకులు విశ్వాసులు అందరూ పాల్గొనే విదంగా సహకరించాలని మండల ప్రెసిడెంట్ కట్ట భాగ్యరాజు ఈ సందర్భంగా సేవకులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల ప్రెసిడెంట్ కట్ట బాగ్యరాజ్, కోశాధికారి,తోకల రాజు, మండల సీనియర్ సేవకులు కిసరి జాన్ మార్క్, ముప్పిరి ఆంధ్రయ్య, గట్టుపల్లి తిమోతి,తదితర దైవసేవకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం..

-అప్రమత్తంగా ఉండండి, సురక్షితంగా ఉండండి..

ఎస్సై జక్కుల సతీష్



వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదేశాల మేరకు ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాజేడు మండలంలోని మండపాక గ్రామ జాతీయ రహదారి వద్ద ప్రజలకు, వాహనదారులకు సైబర్ నేరాల గురించి ఎస్సై జక్కుల సతీష్ అవగాహన కల్పించారు.అప్రమత్తంగా ఉండండి, సురక్షితంగా ఉండండి అని ప్రజలకు వివరించారు.తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు ఓటీపీ లు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ చెప్పవద్దని, సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అప్రమత్తతే మన రక్షణ అని తెలిపారు.ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సివిక్ పనులను వేగవంతం చేయాలి.. సీఎంసీ కమిషనర్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు..

నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



సైబరాబాద్, నవంబర్ 04 (లోకల్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పౌర సేవలపై కమిషనర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, అర్బన్ బయోడైవర్సిటీ (యూబీడీ) విభాగాలతో పాటు జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులు, డిప్యూటీ కమిషనర్లు, సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, మౌలిక సదుపాయాల పనుల పురోగతి, ప్రాధాన్యతా అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కమిషనర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, నాణ్యతలో రాజీ పడకుండా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు జంక్షన్లు, ఫుట్‌పాత్‌లు, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తరచూ నీట మునిగే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకుని, జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి, పౌర మౌలిక సదుపాయాలు, ప్రజా సేవల్లో స్పష్టమైన మెరుగుదల కనిపించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.

జూకల్ రైల్వే అండర్ పాస్ వే బ్రిడ్జి ప్రారంభం.



శంషాబాద్, (లోకల్ గైడ్): శంషాబాద్ మండలం షాపూర్ నుంచి జూకల్ వెళ్లే దారిలో నిర్మించిన రైల్వే అండర్ పాస్ వే బ్రిడ్జిని బుధవారం జూకల్ సర్పంచ్ రాళ్ళబండి ఐలమ్మ ప్రారంభించారు. జూకల్ గ్రామ పెద్దలు మదన్ మోహన్ రెడ్డి సహకారం (ప్రోత్సాహం)తో నిర్మించిన ఈ బ్రిడ్జిని పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని గ్రామ పెద్దలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రైలు వస్తుందంటే ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో సమయం వృధా అయ్యేదని, ఇక రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంతో ఎంతో మేలు జరిగిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చుట్టు పక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టార్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి గుమ్ముల

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి మార్నింగ్ స్టార్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం నల్గొండ మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ప్రారంభించారు.కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, కార్పొరేటర్లు మామిడి కార్తీక్, ఆలకుంట్ల నాగరాజు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, టోర్నమెంట్ నిర్వాహకులు సోలిపురం సతీష్ రెడ్డి, ప్రేమ్ నాయక్ యూనూస్, కుంచం నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి, అజయ్, ఈశ్వర్, కృష్ణ, పోగుల సాయి, మధు, శ్రీకాంత్, కోప్లా, పాక రాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

1000 మందికి పైగా వైద్య సేవలు





ఖమ్మం:నవంబర్4,: లోకల్ గైడ్ : పేదల పక్షపాతిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన స్వర్గీయ పల్లా జాన్ రాములు 88వ జయంతి సందర్భంగా ఆయన కుమారుడు, ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఖమ్మం మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో ఉచిత జనరల్ వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా 1000 మందికి పైగా నిరుపేదలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 300 మందికి పైగా అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఈ శిబిరాన్ని డోర్నకల్ బిషప్ రెవ. కె. సేనం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు స్వర్గీయ పల్లా జాన్ రాములు సేవలను, పల్లా కిరణ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవ. డాక్టర్ విశ్వం, జి. ప్రభాకర్ రావు, రెవ. బి. శ్రీనివాస్ పాల్, రెవ. ఇశ్రాయేల్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లయ్య, చిలకబత్తిని కనకయ్య ,తెలగమల్ల గోవిందు, పాల్గొన్నారు.వైద్య సేవలు అందించిన డాక్టర్లు రఘు, సృజన్, రాజు కుమార్, హరికృష్ణ, గంట కిరణ్‌తో పాటు పల్లా కిరణ్ యూత్ సభ్యులు కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజలకు తన వంతు సహాయం అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కరోనా సమయంలో 3 వేల మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ చేయడంతో పాటు ప్రైవేట్ టీచర్లు, పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. వరదల సమయంలో బాధితులకు ఆహారం, తాగునీరు, దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే నిరుపేద విద్యార్థుల ప్రాథమిక, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించడం, నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో సొంత ఖర్చుతో బోర్లు వేయించడం, ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, అనాథ పిల్లలు, యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సేవ చేయడం సంతోషంగా ఉందని పల్లా కిరణ్ వెల్లడించారు.

మీర్‌పేట్‌లో కత్తులతో కసాయి అల్లుడి దాడి..
ఇద్దరు మహిళలు దుర్మరణం.

జయశ్రీ కాలనీలో కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా కత్తులతో దాడి.

అత్త, బావమరిది భార్య అక్కడికక్కడే మృతి.

భార్య, కుమార్తెకు గాయాలు.

జయశ్రీ కాలనీలో తీవ్ర కలకలం రేపిన కుటుంబ సభ్యులు దారుణ హత్య.

ఉదయం ఘర్షణ పై పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని బంధువుల ఆరోపణ.



హైదరాబాద్ క్రై ప్రతినిధి (లోకల్ గైడ్): హైదరాబాద్ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి కత్తితో కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. రక్తసిక్తమైన జయశ్రీ కాలనీ మీర్‌పేట్‌లోని జయశ్రీ కాలనీలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఆగ్రహానికి గురైన అల్లుడు పదునైన కత్తితో అత్త నిరంజన్ బీ, బావమరిది భార్య రేష్మపై దాడి చేయడంతో వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో నిందితుడి భార్య, కుమార్తెతో పాటు బావమరిది యూసుఫ్ తీవ్రంగా గాయపడ్డారు. యూసుఫ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి పోలీసు ఉన్నతాధికారులు... సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


ఎస్ఐఆర్ పై ఆందోళనలు అవసరం లేదు.

ప్రజ్ఞా భారతి సదస్సులో ప్రముఖ పాత్రికేయులు సురేష్ కొచ్చెట్టిల్.



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్04(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ, దేశవ్యాప్తంగా నిర్వహించే ఎస్ఐఆర్ ప్రక్రియ, దాని వెనుక ఉన్న రాజ్యాంగబద్ధమైన అవసరాలు, మరియు ఓటర్ల జాబితా ఆధారిత తొలగింపులపై సాగుతున్న ప్రచారాలపై ప్రజలలో ఆందోళన అవసరం లేదని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ పాత్రికేయులు సురేష్ కొచ్చట్టిల్ అన్నారు. ప్రజ్ఞ భారతి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ప్రజ్ఞా భారతి వరంగల్ శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు చట్టబద్ధంగా తీసుకునే ప్రమాణ స్వీకారానికి మరియు ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుకు ఉన్న సంబంధాన్ని వివరిస్తూ, ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిబంధనల ప్రకారం ఇది తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు (ఎంపీ, ఎమ్మెల్యే లేదా మంత్రులు) పదవీ బాధ్యతలు చేపట్టే ముందు "చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన రాజ్యాంగాన్ని రక్షించి, కాపాడతాను" అని ప్రమాణ స్వీకారం చేస్తారని గుర్తుచేశారు. అందువల్ల రాజ్యాంగబద్ధమైన ఎస్ఐఆర్ ప్రక్రియను కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులందరిపై ఉందని తెలిపారు. ఎస్ఐఆర్ చరిత్ర మరియు గత అనుభవాలుఈ ఎస్ఐఆర్ ప్రక్రియ కొత్తదేమీ కాదని, గతంలో 8 సార్లు నిర్వహించబడిందని వివరించారు. ఇందులో 6 సార్లు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే (జవహర్‌లాల్ నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ కాలంలో) జరిగాయని తెలిపారు. వాజ్‌పేయి హయాంలో కూడా ఒకసారి ఈ ప్రక్రియ పూర్తయ్యిందని చెప్పారు. 2001-2002 నాటి ఎస్ఐఆర్ తర్వాత దాదాపు 24 సంవత్సరాలుగా పూర్తిస్థాయి సవరణ జరగలేదని ప్రస్తావించారు.ఎస్ఐఆర్ సమగ్ర పరిశీలన సమయంలో జాబితా నుండి పేర్లను తొలగించడానికి ప్రధానంగా 4 కారణాలు ఉంటాయని స్పష్టం చేశారు. దానిలో మొదటిది బిఎల్ఓలు (బూత్ లెవల్ అధికారులు) ఇళ్లకు వెళ్లినప్పుడు ఓటర్లు అందుబాటులో లేకపోవడం. రెండవది మృతి చెందిన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడం. మూడవది ఉపాధి లేదా ఇతర కారణాల వల్ల వేరే నగరాలకు/రాష్ట్రాలకు శాశ్వతంగా వలస వెళ్లిపోవడం. నాలుగవది ఒకే వ్యక్తి పేరు సాంకేతిక లోపాలు లేదా చిరునామా మార్పుల వల్ల రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల నమోదై ఉండటం. హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి వంటి అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంలో దాదాపు 38 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, పెబల్ సిటీ వంటి పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లలో బిఎల్ఓలు స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించడం లాజిస్టికల్‌గా ఎంతో కష్టతరమైన పనని వివరించారు బీహార్‌లో తొలిదశ ఎస్ఐఆర్ సందర్భంగా 67 లక్షల ఓటర్ల పేర్లను తొలగించినప్పుడు ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయని, అయితే క్షేత్రస్థాయిలో రీ-అప్పై లేదా డిలీషన్ సవరణలకు అవకాశం ఇచ్చినా నమోదులు అత్యల్పంగానే నమోదయ్యాయని ప్రస్తావించారు. పశ్చిమ బెంగాల్‌లో 1971 బంగ్లాదేశ్ యుద్ధం నాటి నుండి భారీగా చొరబాట్లు జరగడం, నకిలీ పదవ తరగతి సర్టిఫికేట్లు/రేషన్ కార్డులతో ఓటరు గుర్తింపు సాధించడం వంటి అంశాలు ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో స్పష్టంగా బయటపడ్డాయని విశ్లేషించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటు హక్కును కాలరాయడానికి కాదని, ఓటర్ల జాబితాలో ఉండే అక్రమాలను, బోగస్ ఓట్లను ఏరివేసి ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన చట్టబద్ధమైన ప్రక్రియ మాత్రమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రముఖ అడ్వకేట్ చామర్తి ప్రభాకర్‌పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో కత్తులతో కసాయి అల్లుడి దాడి..
ఇద్దరు మహిళలు దుర్మరణం.
జయశ్రీ కాలనీలో కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా కత్తులతో దాడి.
అత్త, బావమరిది భార్య అక్కడికక్కడే మృతి.
భార్య, కుమార్తెకు గాయాలు.
జయశ్రీ కాలనీలో తీవ్ర కలకలం రేపిన కుటుంబ సభ్యులు దారుణ హత్య.
ఉదయం ఘర్షణ పై పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని బంధువుల ఆరోపణ.



హైదరాబాద్ క్రై ప్రతినిధి (లోకల్ గైడ్): హైదరాబాద్ మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి కత్తితో కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. రక్తసిక్తమైన జయశ్రీ కాలనీ మీర్‌పేట్‌లోని జయశ్రీ కాలనీలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఆగ్రహానికి గురైన అల్లుడు పదునైన కత్తితో అత్త నిరంజన్ బీ, బావమరిది భార్య రేష్మపై దాడి చేయడంతో వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో నిందితుడి భార్య, కుమార్తెతో పాటు బావమరిది యూసుఫ్ తీవ్రంగా గాయపడ్డారు. యూసుఫ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి పోలీసు ఉన్నతాధికారులు... సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఈరోజు తెల్లవారు జామున పాత ఆగిర్యాల గ్రామంలో మేకల దొంగతనం.

మేకల దొంగలను వెంబడించి పట్టుకున్న గ్రామస్థులు.

కేతావత్ శివ,,సబావత్ మహేష్ తలకొండపల్లి ,నవాబ్ పేట వాసులు.

లోకల్ గైడ్ న్యూస్ 04 కొండుర్గ్. : రంగారెడ్డి జిల్లా కొండుర్గ్ మండలంలోని పాత ఆగిర్యాల గ్రామాలలో తరచుగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దుండగులను గ్రామస్థులు పట్టుకున్నారు. వారు ఎంతకాలం నుండి దొంగతనం చేస్తున్నారో ఏమో మరి రాత్రి వేళలోఎవరు లేని సందర్భాలలో రెండు మేకలను దొంగిలిస్తూ చిక్కారు, వివరాలలోకి వెళితే,,పాత ఆగిర్యాల గ్రామంలో ఈరోజు తెల్లవారు జామున సుమారు 4:00 గంటల సమయంలో జంగం గోపర్ధన్ ఇంటి ముందు ఉన్న గుడిసెలో కట్టివేసిన మేకలలో రెండు మేకలను ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి దొంగిలించుకొని వెళ్తున్నారు ఇట్టి దొంగ తనం గమనించిన మేకల యజమాని గ్రామస్తులు సహాయంతో దొంగలను వెంబడించి అతి కష్టం మీద పట్టుకున్నారు అనంతరం దొంగిలించిన రెండు మేకలు, స్కూటీతో సహా నిందితులను కొండుర్గ్ పోలీసులకు అప్పగించారు.దింగలిద్దరూ కేతావత్ శివ,తండ్రి రమేష్ బాబు,నివాసం అజిలాపూర్ తండా, నవాబుపేట మండలం.సబావత్ మహేష్, తండ్రి నారియా,,నివాసం కర్మాస్ తండా,తలకొండపల్లి మండలం.అణు ఇద్దరు వ్యక్తులు దొంగతనానికి పాల్పడి పట్టుబడ్డారు ,ఈవిషయంలో మేకల యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై పూర్తి వివరాలకోసం దర్యాప్తు చేపట్టారు.అయితే గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వారి కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.అని కొండుర్గ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ఎస్ వర ప్రసాద్ మీడియాకు ద్వారా తెలిపారు.


RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచకపల్లి రెండెన్న

ఎన్నికలకు సర్వం సిద్ధం.. సమస్యాత్మక గ్రామాల్లో భారీ బందోబస్తు




తుగ్గలి, నవంబర్ 04 (: మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ప్రశాంత ఎన్నికల కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున, తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలిపారు. ఏ గ్రామానికి ఏ సిబ్బంది వెళ్లాలి, ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే విషయంలో గ్రామాల వారీగా సిబ్బందికి డ్యూటీలు కేటాయించామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేయడంతో పాటు, గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లు, డబ్బు, మద్యం పంపిణీ వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సైలు కోరారు.

బ్రేకింగ్ న్యూస్: వేములపాడు రైల్వే గేట్ వద్ద విషాదం..
మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి!





యాడికి మండలం. నవంబర్ 4: అనంతపురం జిల్లా । యాడికి మండలం యాడికి మండలం వేములపాడు రైల్వే గేట్ సమీపంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్‌పై ఒక మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. మృతులను యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన ప్రతిష్ఠ (39), ఆమె ఇద్దరు కుమార్తెలు భావన (6), పల్లవి (4)గా గుర్తించినట్లు సమాచారం. ప్రతిష్ఠ భర్త పేరు అనిల్‌గా తెలిసింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన ఎలా జరిగింది? ముగ్గురి మృతికి గల కారణాలేమిటి అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో పుప్పాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

తిరిగి స్వంత గూటికి చేరిన సీనియర్ నాయకుడు రామచంద్రప్ప!
ఎమ్మెల్యే అమిలినేని సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న రామచంద్రప్ప



కళ్యాణదుర్గం బి గోవిందు నవంబర్ 4 : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం గుండిగానివల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రామచంద్రప్ప తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు.గత పది రోజుల క్రితం వైసీపీ నాయకులు రంగయ్య సమక్షంలో వైసీపీ కండువా కప్పుకుని ఆ పార్టీలో చేరిన రామచంద్రప్ప, అక్కడ తనకు తగిన గౌరవం, మర్యాద లభించడం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో తిరిగి టీడీపీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి తిరిగి వచ్చారు. రాబోయే జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు గెలుపు కోసం కృషి చేస్తానని రామచంద్రప్ప తెలిపారు.

దేవినేని ధర్మతేజ ని మర్యాదపూర్వకంగా కలసిన మున్సిపల్ చైర్మన్ బుట్టా లక్ష్మీ తిమ్మరాజు



కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు నవంబర్ 4 : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా అఖండ విజయం సాధించిన బుట్టా లక్ష్మీ తిమ్మరాజు నేడు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

బ్రహ్మసముద్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయ్ !
సొంతగూటికి చేరుకున్న గుండిగానివల్లి టీడీపీ సీనియర్ నాయకుడు రామచంద్రప్ప !



కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు నవంబర్ 4 : జడ్పీటీసీ అభ్యర్థి శ్రీరాములు గెలుపే లక్ష్యంగా కీలక అడుగు. రాజకీయంగా చక్రం తిప్పుతున్న నేత. బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రప్ప తిరిగి సొంతగూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో నేడు టీడీపీ కండువా కప్పుకోనున్నారు. రానున్న జిల్లా పరిషత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జడ్పీటీసీ అభ్యర్థి శ్రీరాములు గెలుపే లక్ష్యంగా రామచంద్రప్ప కీలకంగా వ్యవహరించనున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గుండిగానిపల్లిలో తనకున్న పరిచయాలు, రాజకీయ అనుభవంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. రామచంద్రప్ప రాకతో బ్రహ్మసముద్రం మండలంలో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొననుందా జడ్పీటీసీ గెలుపు కోసం రాజకీయ సమీకరణాలు ఏ మలుపు తిరగనున్నాయి? అనేది ఆసక్తికరంగా మారింది! సైకిల్ జోరు... శ్రీరాములు గెలుపే లక్ష్యం!

మేయర్‌గా ఎన్నికైన వంగవీటి రాధాకృష్ణకు ఎంపీ కేశినేని చిన్ని కార్యాలయంలో ఘన సన్మానం కూటమి నేతల సంబరాలు




విజయవాడ(ఎంపీ కార్యాలయం)విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమికి ప్రజలు ఘన విజయాన్ని అందించడంతో విజయవాడలో కూటమి శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. విజయవాడ మేయర్‌గా ఎన్నికైన వంగవీటి రాధాకృష్ణకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ మక్కెన మల్లికార్జునరావు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు టీడీపీ సీనియర్ నాయకుడు బుద్ధా వెంకన్న, గద్దె అనురాధ తదితరులు పాల్గొని నూతన మేయర్‌కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలు



మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణకు పట్టం కట్టారని, కూటమిపై తమకున్న విశ్వాసాన్ని ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టంగా చాటిచెప్పారని అన్నారు. మొత్తం 86 డివిజన్లలో ఎనిమిది మినహా మిగిలిన అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ప్రజలు అందించిన తిరుగులేని తీర్పుకు నిదర్శనమన్నారు. 76 డివిజన్లలో విజయం సాధిస్తామని అంచనా వేయగా, 78 డివిజన్లలో కూటమి అభ్యర్థులు గెలుపొందడం విశేషమని పేర్కొన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదైనప్పటికీ ప్రజలు కూటమికి ఇంతటి ఘన విజయాన్ని అందించారని, ఓటింగ్ శాతం మరింత పెరిగి ఉంటే రెండు లక్షల మెజారిటీని కూడా దాటేవారమని అభిప్రాయపడ్డారు.ఈ విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విజయవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు నగరంలో కూటమి పాలకవర్గం సమన్వయంతో పనిచేసే ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వంతో విజయవాడ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, విజయవాడలోని మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తనకు అండగా నిలిచి విజయానికి కృషి చేశారని తెలిపారు.విజయవాడ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను, కార్పొరేటర్లను కలుపుకొని నగరంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో నగర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.తన గెలుపు కోసం కూటమి అభ్యర్థులందరూ సమష్టిగా కృషి చేశారని, ప్రతి ఒక్క కార్పొరేటర్ తమ విజయం కోసం ఒక సవాలుగా తీసుకొని పనిచేశారని కొనియాడారు. ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్క ఓటరుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ గెలుపు నాది కాదు.. ఇది విజయవాడ ప్రజల గెలుపు. నాపై నమ్మకం ఉంచి మేయర్‌గా అవకాశం కల్పించిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ విజయవాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాను" అని వంగవీటి రాధాకృష్ణ స్పష్టం చేశారు. విజయవాడ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ముందడుగు ఎన్నికల్లో ప్రజలు అందించిన ఘన విజయాన్ని బాధ్యతగా భావిస్తూ, విజయవాడ నగర అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేలు, మేయర్, కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కూటమి నేతలు ఆకాంక్షించారు. నగర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ విజయవాడను అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు

విజయవాడ సెంట్రల్‌లో చరిత్రాత్మక విజయం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

– కార్పొరేటర్లను సన్మానం చేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు




విజయవాడ సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు వారి కార్యాలయం నందు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మోగించిన సందర్భంగా గెలుపొందిన కార్పొరేటర్ లను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులకు అద్భుతమైన విజయాన్ని అందించి తమ ఆశీర్వాదాలను అందించారు.ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 27 నెలలుగా రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం చేస్తున్న కృషికి ప్రజలు తమ తీర్పు ద్వారా మద్దతు పలికారు.ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాబోయే రోజుల్లో మరింత బాధ్యతతో పనిచేస్తాం. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మొత్తం 29 కార్పొరేటర్ స్థానాలకు గాను 28 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం చారిత్రాత్మకం. 100 శాతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగిన మా ప్రయాణంలో ప్రజలు అందించిన ఈ భారీ విజయం మాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది, ఈ చారిత్రాత్మక విజయాన్ని భవిష్యత్తులోనూ నిలబెట్టుకుంటూ విజయవాడ సెంట్రల్‌ను మరింత అభివృద్ధి చేస్తాం.యువతకు రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన. అందులో భాగంగానే కూటమిలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం. జనసేన పార్టీ తరపున వంగవీటి రాధాకృష్ణ వంటి అనుభవం కలిగిన యువ నాయకులకు అవకాశం కల్పించడం సంతోషకరం.రాబోయే రోజుల్లో విజయవాడ నగర అభివృద్ధి కోసం ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేలు, మేయర్‌తో పాటు 86 మంది కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేస్తాం. పార్టీలకు అతీతంగా నగర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం. యువతకు మరిన్ని అవకాశాలు కల్పిస్తూ వారి భాగస్వామ్యంతో విజయవాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం.ఈ అద్భుతమైన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



ప్రశాంత ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు.. ఓటింగ్‌కు సర్వం సిద్ధం!

కౌతాళం మండలంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన..
బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి సిద్ధం
ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: అధికారులు

కౌతాళం మండలంలో గురువారం జరగనున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు) ఎన్నికల సామగ్రిని పరిశీలించి, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఓటర్లు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సర్దుబాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను ఆర్వో రంగస్వామి, ఎంపీడీవో స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి అందుబాటులో ఉందా, బ్యాలెట్ బాక్సులు సక్రమంగా ఉన్నాయా, ఎన్నికల విధులకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయా అనే అంశాలను అధికారులు పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం: సీఐ ప్రకాష్ కుమార్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కౌతాళం సీఐ ప్రకాష్ కుమార్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికల నిర్వహణకు అధికారులు, పోలీసు సిబ్బందికి సహకరించాలని సీఐ ప్రకాష్ కుమార్ కోరారు.







ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారుల పిలుపు

మండలంలోని ఓటర్లు గురువారం జరిగే పోలింగ్‌లో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం అనుమతించిన ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాన్ని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సూచనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. కౌతాళం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. గురువారం జరగనున్న పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి కావడంతో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\